# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




### ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

2వ పేజీలో...

# ఆన్‌లైన్ మోసాలు



## రెండు సంవత్సరాలుగా నడుస్తున్న ఎంఎల్ఎం ప్రోగ్రామ్స్

- నీరుగారి పోతున్న ఆశలు
- 5 యాప్‌ల నిర్వహణ
- 4 యాప్‌ల మూసివేత
- ఒక యాప్ నడుస్తున్న వైనం
- రాష్ట్రంలో ఎక్కడ 7 స్టార్‌కు వెళ్లని బిజినెస్
- జగిత్యాలలో 7 స్టార్‌కు వెళ్లిన వ్యాపారం
- ముగ్గురు వ్యక్తులు 7స్టార్ వ్యాపారం
- ఒక 7స్టార్ వ్యక్తి 300 కోట్ల వ్యాపారం చేయాలి
- జిల్లాలో 3000 కోట్లు దాటిన ఆన్‌లైన్ వ్యాపారం
- కమీషన్ తగ్గుతుందని ప్రచారం
- రెండు రోజుల కిందనే 100 కోట్ల టాప్‌ఆప్ కొట్టిన వైనం
- మాయమాటలతో మోసపోతున్న సామాన్య ప్రజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మాయ మాటలతో సామాన్య ప్రజలను ఆన్‌లైన్ వ్యాపారాల్లో లక్షలలో పెట్టుబడులు పెట్టిస్తూ మోసాలకు గురిచేయడంతో లబోదిబో అంటూ మోసం చేశాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయగా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు అవుతున్నాయి.కొందరు వ్యక్తులు క్రిప్టో కరెన్సీ పేరుతో మాయ మాటలు చెబుతూ అనేక మంది దగ్గర లక్షల కొద్ది డబ్బులు పెట్టించుకొని అవి రాకపోవడంతో సదరు వ్యక్తులు లబోదిబోమంటూ మోసపోయామని సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు.గత 2022 నవంబర్ నుండి క్రిప్టో కరెన్సీ పేరుతో యూనిటిమేటా,మెటా పండు,రెక్సోస్,మేటపోర్స్,మ్యాట్రిక్ తదితర యాప్‌లతో అనేకమంది వ్యక్తులతో ఎంఎల్ఎం,మల్టీ లెవెల్ మార్కెట్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.కాగా మొదట ఎంఎల్ఎం ప్రోగ్రాం నిర్వహించే వ్యక్తులు మాయమాటలతో లక్ష రూపాయలు పెడితే 90

2 లో..



2 లో..

# వ్యవస్థ సాఫీగా కొనసాగడంలో పోలీసులది కీలక పాత్ర

- అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- పోలీసు అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, వ్యవస్థ సాఫీగా నడవటంలో పోలీసులది కీలక పాత్రని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ ఆవరణలో సోమవారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల కలెక్టర్ దీపక్, పెద్దపల్లి డిసిపి చేతన హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వివిధ సంఘటనలలో ఉగ్రవాదులచే,

## నవజాత శిశువు మృతదేహం లభ్యంపై..

# ఆర్డీవో విచారణ

### వైద్యులపై ఆగ్రహం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులు అంటేనే.. చిదరించుకునే పల్లెజనం.. జర ఇప్పుడిప్పుడే సర్కారు దవాఖానలో



2 లో..

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించుటలో జాప్యం ఉండకూడదు

ప్రజావాణి ఫిర్యాదులు 46

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



2

## ఆన్‌లైన్ మోసాలు

(మొదటి పేజీ తరువాయి..)

రోజులలో రెండు లక్షలు డబ్బులు వస్తాయని, డబ్బులు పెట్టించుకుంటున్నారు. కొద్దిరోజుల తర్వాత కమిషన్ ఎక్కువ రావాలంటే నీకింద 5గురు వ్యక్తులపైన జాయిన్ చేసుకోవాలని తెలుపుతున్నారు. ఈ చైన్ వ్యాపారంలో ఆశపడి అనేకమంది ఈ ఎంఎల్ఎం ప్రోగ్రామ్స్‌లో నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, రెవెన్యూ డిపార్ట్మెంట్, ఉద్యోగులు, రియల్ ఎస్టేట్, చేసేవాళ్ళు ఫైనాన్స్ నిర్వహించేవాళ్ళు, చిరు వ్యాపారులు, కిరాణ షాపు నిర్వహించేవారు, బ్యాంకులో ఉద్యోగం చేసేవారు సామాన్య ప్రజలుతో పాటు అనేకమంది ఈ యాప్‌లో లక్షల కొద్ది డబ్బులు పెట్టినారు. అనేకమంది సంత డబ్బులు పెట్టడంతో పాటు ఇండ్లు భూములు అమ్ముకోవడం లేదా కొదవ పెట్టడం బంగారం కుదువ పెట్టడం 5 నుండి 10 శాతం వడ్డీలకు అప్పులు తెచ్చి ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీ దందాలో లక్షల కొద్ది పెట్టుబడులు పెట్టినారు. ఒకరిని చూసి ఒకరు డబ్బులు పెట్టడంతో ఇప్పటికే నాలుగు యాప్‌లు మూతపడడంతో డబ్బులు పెట్టిన వ్యక్తులు వారి వారి ఇండ్లలోకి వెళ్లి గొడవలు చేయగా డబ్బులు ఇవ్వను పో అంటూ ఘర్షణలకు దిగుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకుంటున్నారు. దీంతో కొందరు వ్యక్తులపై కేసులు నమోదుకాగా రిమాండ్‌కు తరలిస్తున్నారు. కొందరు వ్యక్తులు రేపు ఇస్తం మాపిస్తాం వారం తర్వాత డబ్బులు ఇస్తామంటూ కాలయాపన చేయడంతో డబ్బులు వస్తాయని పెట్టుబడి పెట్టిన వారు నమ్మిక కొద్ది వేచి చూస్తున్నారు. ఈ ఎంఎల్ఎం యు బిట్ కాయిన్ ప్రోగ్రాంలో ఒక వ్యక్తి డబ్బులు పెట్టి వ్యాపారం చేయాలంటే ఒక స్టార్‌గా నమోదు కావాలంటే కోటి రూపాయల వ్యాపారం చేయాల్సి ఉంటుందని మూడో స్టార్‌గా నమోదు కావాలంటే మూడు కోట్ల వ్యాపారం చేయాలి నాలుగో స్టార్‌గా కావాలంటే 10 కోట్ల వ్యాపారం చేయాలి, 5 స్టార్ కావాలంటే 50 కోట్ల లోపు బిజినెస్ చేయాలి. 7 స్టార్ కావాలంటే 250 నుండి 300 కోట్ల వ్యాపారం చేయాలి. ఇలా జగిత్యాల జిల్లాలో ఇప్పటికీ సుమారు 3000 కోట్లపైనే వ్యాపారం జరిగినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 7 స్టార్ చేసిన బిజినెస్ ఏ జిల్లాలోనూ లేదు. నిర్మల్‌లో 5 నుండి 5 స్టార్ల బిజినెస్ మాత్రమే జరిగింది. జగిత్యాల జిల్లాలో 7 స్టార్ చేసిన ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. వీరి వ్యాపారమే 900 కోట్ల వ్యాపారం చేసినట్లు వీరికింద అనేకమంది వ్యాపారం చేయడంతో వేల కోట్ల ఇప్పటికి వ్యాపారం జిల్లాలో జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. యాప్‌ల నిర్వాహకులు కమీషన్ తగ్గుతుందని టాప్ అప్ చేసుకోవాలని ఇప్పుడు చేస్తేనే కమీషన్ ఉంటుందని తెలపడంతో రెండు రోజుల క్రితం అనేక మంది వ్యక్తులు 100 కోట్ల పైనే మళ్లీ పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. మొదట పెట్టుబడి పెట్టిన వారికి అనేక లాభాలు రాగా చివరి దశలో పెట్టుబడి పెడుతున్న సామాన్య ప్రజలు తెలిసి తెలియక అప్పులు చేసి డబ్బులు పెడుతున్న అనేకమంది నిరుద్యోగులు చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొందరు ఎంఎల్ఎం ప్రోగ్రాం నిర్వాహకులు కోట్లలో డబ్బులు దాచుకున్నారని పెట్టుబడి పెట్టిన వారికి ఇవ్వడం లేదని వారికి తెలిసిన బంధువులకు మిత్రులకు చెప్పుకొని వారి గోడు వెళ్లబోసుకుంటున్నారు.

ఇప్పటికే అనేకమంది నిరుద్యోగులు సామాన్య ప్రజలు ఇంట్లో చెప్పకుండా పలువురు మహిళలు ఈ ఆన్‌లైన్ డమ్మీ క్రిప్టో కరెన్సీలలో పెట్టుబడులు పెట్టి మోసపోయామని ఇతర వ్యక్తులు పెట్టుబడులు పెట్టి మోసపోయి రోడ్డున పడి ఆత్మహత్య చేసుకోకముందే ఇలాంటి డమ్మీ క్రిప్టో కరెన్సీలు ఎంఎల్ఎం తదితర యాప్‌లపై పోలీసులు గట్టిగా నిఘా పెట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం రోజు ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ, ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న ధరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్, నిజాంబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష ధరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 ధరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 ధరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు ధరఖాస్తులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని కలెక్టర్‌లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. యువ ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఏ ఒక్కరిని వదలకుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు ధరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువు మృతదేహం లభ్యంపై.. ఆర్డీవో విచారణ..

(మొదటి పేజీ తరువాయి..)

కాలు మోపుతున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగానే మిగిలిపోయింది. దీనికి తోడు ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంత మంది ప్రభుత్వ డాక్టర్లు హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలలో కార్పోరేట్ స్థాయి ప్రైవేట్ వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. జమ్మికుంట, హుజురాబాద్‌లలో లింగనిర్ధారణ పరీక్షలు భృణహత్యలు జరుగుతున్నాయన్న సంఘటనలతో, జిల్లా వైద్యాధికారులు ఇప్పటికే ప్రైవేట్ ఆసుపత్రులపై కొరడ ఝుళిపించి, ఆసుపత్రులను మూసివేయడంతో సర్కారు డాక్టర్లు గుట్టుచప్పుడు కాకుండా వారి ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే

పేషంట్లను తమదైన శైలిలో సర్కారు దావాఖానలకు రప్పించుకుని, గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ల పర్వానికి తెరలేపడంతో నాలుగు రోజుల క్రితం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బాత్రూమ్‌లో అప్పుడే జన్మించిన శిశువు మృతదేహం లభ్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖకు మాయనిమచ్చగా ఏర్పడింది.

**ఈ సంఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు,**

జెడ్పిడిప్యూటి సిఈవో పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు గంటల పాటు ఆర్డీవో రమేష్‌బాబు ఒక్కొక్క డాక్టర్‌ను పిలిపించుకుని, నిజానిర్ధారణ విచారణ జరిపారు. ఈ విచారణలో పలు ఆసక్తికరమైన సంఘటనలు వెలుగు చూసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఆసుపత్రిలో జరుగుతున్న వరుస సంఘటనల పట్ల వైద్యులు తమకు ఏమితెలియనట్లుగా తప్పించుకునే సమాధానం ఇవ్వడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మృతి చెందిన నవజాత శిశువు ఏ తల్లి కన్నబిడ్డ, ఆ తల్లిపేరు, ఊరు, ఏ డాక్టర్ సమక్షంలో ఆసుపత్రిలో జాయిన్ అయింది. ఎవరు ప్రైవేట్ ఆసుపత్రి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేసారన్న అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. ఇంక పూర్తి నిజానిర్ధారణ కావల్సి ఉందని, ఆర్డీవో రమేష్‌బాబు విలేకరులకు తెలిపారు. ఆర్డీవో విచారణలో జమ్మికుంట తహసిల్దార్ రమేష్‌బాబు, హుజురాబాద్ తహసిల్దార్ కనకయ్య, వైద్యురాలు దీవతో పాటు మరికొందరు అధికారులు పాల్గొన్నారు.

**సీసీ పుటేజ్‌ల ఆధారగా పోలీసుల విచారణ..**

కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో హుజురాబాద్ సిఐ జి తిరుమల్‌గౌడ్, జమ్మికుంట సిఐ వరంగంటి రవిలు గత నాలుగు మాసాలుగా ఇటీవల జరిగిన పలు సంఘటనలో విధుల పట్ల చొరవ తీసుకుని, పోలీసులు చేదిస్తున్న సంఘటనలు కరీంనగర్ జిల్లాలో సంచలనం రేపుతున్నాయి. హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 20కిలోల గంజాయి పట్టుకోవడం, నిందితులను జైలుకు పంపడం, సైదాపూర్, రాజపల్లి గ్రామంలో జరిగిన రెండు హత్య సంఘటనలపై పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, 24గంటల వ్యవధిలో హత్య సంఘటనలు చేదించి, నిందితులను జైలుకు పంపడంతో హుజురాబాద్, జమ్మికుంట పోలీసులను ఈ ప్రాంత ప్రజలు శభాష్ అంటున్నారు. ఇప్పుడు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన నవజాత శిశువు మృతదేహం లభ్యంపై హుజురాబాద్ సిఐ తిరుమల్‌గౌడ్ సీసీ పుటేజ్‌లను స్వాధీనం చేసుకుని, అత్యంత రహస్యంగా విచారణ జరుపుతున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్న ఒక డాక్టరమ్మ తన ప్రైవేట్ ఆసుపత్రి నుండి మహిళ అబార్షన్ చేయడానికి ప్రభుత్వ ఆసుపత్రికి తన డ్యూటీలో రప్పించుకుని, అబార్షన్ చేసి, మృతి చెందిన శిశువు మృతదేహాన్ని అప్పటికే అప్పుడు అరుబయట పడేసే అవకాశం లేకపోవడంతో తాత్కలికంగా బాత్రూమ్‌లో పడేయడంతో ఈ సంఘటన వెలుగు చూసినట్లు పలు విషయాలు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

## వ్యవస్థ సాఫీగా కొనసాగడంలో పోలీసులది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా అమరులైన పోలీసు అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు నివాళి అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి సిపి, మంచిర్యాల కలెక్టర్, పెద్దపల్లి డిసిపి, పోలీసు, ఇతర అధికారులు సిబ్బంది నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో సంఘ విద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తామని అన్నారు. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని, అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంక టేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏసిపి ఎఆర్ ప్రతాప్, సుందర్ రావు, సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్స్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీ సు సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, ఎట అశోక్ కుమార్, ఎఆర్ సివిల్, వివిధ వింగ్స్, సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించుటలో జాప్యం ఉండకూడదు





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను ఆలస్యం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతంరెడ్డిలతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతంరెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కొరకు రాత్రింబవళ్లు మేల్కొని ఉంటారు

మహబూబాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముందుగా పోలీస్ వందనం స్వీకరించి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ నెల 21 నుండి వారం రోజుల పాటు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లడక్‌లోని అక్సాయిన సముద్ర మట్టానికి 16–18వేల అడుగుల ఎత్తులో హాట్‌స్ప్రింగ్ ప్రాంతంలో 1959 అక్టోబర్ 21న విదుల్లో ఉన్న 10మంది సిఆర్‌పి జవానులు చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరుల య్యారన్నారు. తమ శక్తికి మించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన పదిమంది పోలీసుల వీరోచిత పోరాటం ప్రజల్లో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించిం దన్నారు. 1960నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో వారు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం అనుక్షణం శ్రమిస్తున్నారన్నారు. అనంతరం పోలీస్‌శాఖ ఇటీవల వరదలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలులో మానుకోటను ముందంజలో ఉంచాలి

-డియంహెచ్‌వో మురళీధర్

మహబూబాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అమలులో జిల్లా వెనుకబడి ఉందని అలసత్వం వహించిన సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 12వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారిచే, మూడు,నాలుగు చెకప్‌లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించాలని, గర్భిణీ స్త్రీలను పంపడానికి 102వాహనంలో తీసుకువెళ్లాలని తెలిపారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా రానున్న వారం రోజులు ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పల్లె దవాఖానలలో అయోడిన్‌తో కూడిన ఉప్పును ఉపయోగించేలా ప్రజలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్లను 30సంవత్సరాల పైబడిన వారందరిని స్క్రీనింగ్ చేయాలని వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని కోరారు. కీటకజనిత వ్యాధులైన మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, ఫైలేరియా, దోమల వల్ల వ్యాపిస్తాయని వాటిని అరికట్టడానికి డ్రైడే డ్రైడే నిర్వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డిప్యూటీడెమో ప్రసాద్, కెవి రాజు, గీత, పురుషోత్తం, శారద, రామకృష్ణ, డిపిఒ రుక్ముద్దిన్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి హంసవాహన సేవ

గార్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



మండల పరిధి మద్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురం దేవాలయంలో ఆదివారం రాత్రి శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామికి హంసవాహన సేవ వైభవంగా నిర్వహించారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభూగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వస్వామి బ్రహోత్సవాలలో భాగంగా 5వరోజు స్వామివారి ఆలయంలో కనుల పండువగా తెప్పోత్సవం నిర్వహించారు. స్వామివారి తెప్పోత్సవం అనంతరం హంసవాహన సేవా నిర్వహించడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తుంది. వంశపారంపర్య అర్చకులు స్వామివారి ఆలయంలో రాత్రి వేదమంత్రోత్సరణలతో నిత్యహవనము, బలిహరణము నిర్వహించారు. రాత్రి గం. 8.05ని.లకు అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక హంసరథంపై స్వామి అమ్మవారలను అలంకరించారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి ఆర్. సమత, భక్తులతో కలిసి స్వామివారికి హారతిఇచ్చి గోవిందా నామస్మరణ చేస్తు హంసరథాన్ని ప్రారంభించారు. వేదమంత్రాల ఉచ్ఛరణ, సన్నాయి, మేళతాళాలతో ఆలయం చుట్టు ఏడుకొండలవాడ వేంకటరమణ గోవిందా.. గోవిందా.. నామస్మరణలతో కనులపండువగా నిర్వహించారు. అనంతరం అర్చకులు సదస్యం, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం గోవిందాచార్యులు స్వామి, అచ్యుత్తాచార్యులు స్వామి, విష్ణువర్ధనాచార్యులు, నందకిషోరచార్యులు, ఆలయ నిర్వహణ అధికారిణి ఆర్.సమత, భక్తులు చంటి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామకార్యదర్శి, సహాయకార్యదర్శిగా కొండయ్య, నరేష్

గార్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి, సహాయకార్యదర్శిగా అదేగ్రామానికి చెందిన వంగూరి కొండయ్య, బాణోత్ నరేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ సోమవారం తెలిపింది. ఆదివారం గ్రామంలో నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ మహాసభలో 15మందితో కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గత18 సంవత్సరాలుగా కొండయ్య పార్టీలో చురుకుగా పాల్గొనడమే కాక డివైఎఫ్ఐ ఇల్లందు డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారని, డివైఎఫ్ఐ మండల కమిటి సభ్యులుగాను, గ్రామశాఖ అధ్యక్షులుగాను నరేష్ గత కొంతకాలంగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తమపై పార్టీ నమ్మకం ఉంచి శాఖాబాధ్యతలు అప్పచెప్పడం నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ నిబంధనలు అనుగుణంగా పార్టీకి మావంతు సేవలు అందిస్తామని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. సహకరించిన పార్టీ జిల్లా, మండల, గ్రామశాఖ కమిటిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, దాసరి వెంకటయ్య, వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, ఇమ్మడి గోవిందు, చింత ఎల్లయ్య, శాఖ సభ్యులు, తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుల అరెస్ట్‌కు డిమాండ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలం ఒబులాపూర్‌లో ఇంటి స్థల వివాదంలో పల్లెపు సాయిలు అనే వ్యక్తిని హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని మృతుడి భార్య, ఇద్దరు కూతుర్లు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన మెట్‌పల్లి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో సాయిలును హత్య చేసిసన కేసులో నిందితులందరిని అరెస్ట్ చేయాలని కోరుతూ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మృతుని భార్యతో పాటు కుటుంబ సభ్యులు రాస్తారోకో చేశారు. ఈ కేసులో కొందరిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులందరిని అరెస్ట్ చేయాలని మృతుడి భార్య, పిల్లలు రోధిస్తూ పోలీసులకు దండం పెట్టి వేడుకున్నారు. వారి ఆందోళనతో జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి డీఎస్పి ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యతో సంబంధమున్న ఎవరిని కూడా వదలిపెట్టబోమన, నిందితులందరిని తొందరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు.

## దొంగ ఆచూకీ తెలిపిన వారికి నగదు పారితోషికం

వేములవాడ, ప్రభాతవార్త.



దొంగ ఆచూకీ తెలిపిన వారికి నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రకటించారు. ఈ నెల 19న మధ్యాహ్నం సమయంలో వేములవాడ పట్టణ పరిధిలో గల మటన్ మార్కెట్ ఏరియాలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి, బంగారు ఆభరణాలను దొంగిలించాడని, ఆ వ్యక్తి వయస్సు దాదాపు 35 నుంచి 40 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, చామన ఛాయ రంగు కలిగి, నలుపు రంగు డబ్బాల షర్ట్ ధరించి, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, పాక్షికంగా వికలాంగుని మాదిరిగా నడుస్తున్నాడని తెలిపారు. వ్యక్తి వివరాలు, ఆచూకీ కానీ తెలిపిన వారికి ఐదువేల పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి వివరాలు తెలిసిన వేములవాడ టౌన్ సిఐ 8712656413, ఎస్ఐ 8712580413 నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

## గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం సుద్దాల గ్రామ శివారున కావేరి కాటన్ మిల్ వద్ద గతంలో గంజాయితో పట్టుబడిన సుద్దాల గ్రామానికి చెందిన వడ్లూరి వెంకటేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని, ఇదే కేసులో మర్తన్నపేట గ్రామానికి చెందిన నీరటి సాయి కుమార్ అప్పటి నుంచి పరారీలో ఉండగా, సాయి కుమార్ ఇంటి వద్ద ఉన్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చందుర్తిలో మాట్లాడుతూ యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని, యువత గంజాయికి దూరంగా ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు.

## యువకుడి అదృశ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెంకు చెందిన బరిగెల బాబు (25) యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. శనివారం ఇంటి నుండి వెళ్లిన బాబు ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని సోదరుడు బరిగెల సోమేష్ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవ్వరికి అగుపించిన పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

## విద్యుత్ ప్రమాధాలపై అప్రమత్తంగా ఉండాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధికలో వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల పలు సూచనలు చేశారు. విద్యుత్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారు. రమేష్ చరందాస్ రామారావు, నరేష్, మధుసూదన్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓబిసి మండల అధ్యక్షునిగా హరికృష్ణ

ఇనుగుర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పిసిసి అద్యక్షులు మహేష్‌గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మర్ద హరికృష్ణను ఓబిసి మండల అద్యక్షునిగా నియమకం చేసినట్లు జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ....కాంగ్రేస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి నా నియమకానికి సహాకరించిన జిల్లా అద్యక్షులు మేఖల వీరన్న, వివిధ గ్రామాల గ్రామపార్టీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాలమహానాడు గోడపత్రిక ఆవిష్కరణ

ఇనుగుర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ఈ నెల 25నుండి భద్రాచలం నుండి హైద్రాబాద్ వరకు జరిగే మాలమహానాడు పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికను మండల అద్యక్షులు నాగేల్లి సుదీర్ అద్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి అశోధ బాస్కర్ చేతుల మీదుగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించే మాలల పాదయాత్ర, బహిరంగ సభకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, కారం ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు బేతుమల్ల మనోజ్, పప్పుల అంజి, దార్ల రాంమ్మూర్తి, బేతుమల్ల చంద్రయ్యా, యనమల దర్గయ్యా, పప్పుల వెంకన్న, సాయిలు, బిక్షం, రమేష్ పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టి, బి వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా ఆనంద్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

జీవిత భీమా సంస్థలో ఎస్సి, ఎస్టి, బి వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా 13వ సారి ఏకగ్రీవంగా పి.ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక జీవిత భీమా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బ్రాంచ్ నూతన కమిటీని డివిజనల్ ప్రసిడెంట్ లక్ష్మినారాయణ, సెక్రటరీ కిషన్‌నాయక్‌లు హాజరు కాగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో బ్రాంచ్ గౌరవ అధ్యక్షునిగా మాంజ్యాజినాయక్, సెక్రటరీగా బానోతన శంకర్, ఉపాధ్యక్షునిగా గుగులోతు చంద్రిక నారి, వైస్ సెక్రటరీగా దాసరి రవి, కోశాధికారిగా మల్లయ్య, ఈసి సభ్యులుగా మోహన్, హరి, వేరల్, మారుతి, శంకర్ లను ఎన్నుకున్నారు. బ్రాంచ్‌లో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా అన్నా అంటే నేనున్నా అంటూ వచ్చి సమస్యను పరిష్కరించారని, సంఘం బలోపేతానికి ఎనలేని కృషిచేశారని ఇట్టి సేవలను గుర్తించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివాస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం 81వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలోతు రవీందర్ చౌకిదార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం నేతాజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజి సేవా సమితి అధ్యక్షుడు కందుల నాగరాజు, లక్ష్మణ్, వివేక్, రోహిత్, గంగాధర్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, శోభన్‌బాబు, వెంకటేష్, శ్రీనివాస్, రఘు, సత్యనారాయణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి క్వింటాల్ గరిష్ట ధర 'రూ. 7000

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడి పత్తి 2210 క్వింటాళ్ళు 251 వాహనాల్లో సోమవారం రైతులు విక్రయానికి తీసుకురాగా పత్తి క్వింటాళ్ కు గరిష్ట ధర రూ. 7వేలు, మోడల్ ధర రూ. 6800, కనిష్ట ధర రూ. 6వేలు చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ప్రభుత్వ నియమ, నిబంధన మేరకు పత్తిలో తేమ లేకుండా ఇంటి వద్దనే ఎండబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్ధతు ధరలు పెంచాలని మార్కెట్ సెక్రటరీ మల్లేశం రైతులకు సూచించారు.

## గార్ల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలి

గార్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రయాణికుల సౌకర్యార్థం గార్ల రైల్వేస్టేషన్ అభివృద్ధి ఆధునీకరణకు తమవంతుగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కోరారు. గార్లరైతుబంధు సమితి కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ సోమవారం ఖమ్మం పట్టణంలో ఎంపిక్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు వనతిపత్రం అందించి గార్ల రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ళ నిలుపుదల, ప్లాట్‌ఫాం పెంపు, ఎక్స్‌ప్రెస్‌ల కోచ్ వివరాలకై డిస్ప్లే బోర్డుల ఏర్పాటు చేసి అభివృద్ధి, ఆధునీకరణకు కృషి చేయాలని ఈసందర్భంగా రాధాకృష్ణ కోరారు. ఈవిషయాలపై రైల్వేబోర్డు సమావేశంలో గార్ల రైల్వేస్టేషన్ ఆధునీకరణ, సమస్యల విషయాలపై చర్చ జరిపి అమలుకు కృషి చేయాలని కోరారు.

## అమరుల యాదిలో సంస్మరణ దినోత్సవం : ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పోలీసు అమరుల యాదిలో ప్రతిసంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు స్ధానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. ఆదివారం అమరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని స్ధానిక అంబేడ్కర్ సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు పోలీసులు, నాయకులు, యువకులతో కలిసి క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...1959 అక్టోబర్ 21న మంది పోలీసుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండా, చైనా రక్షణ బలగాలు సీయాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిం చడంతో పోలీసుల బలగాలు దీటుగా ఎదురొడ్డి నిలిచిన పోరాటంలో పదిమంది భారత జవాన్లు ప్రాణాలు కొల్పోయారు, నాటినుండి విధినిర్వాహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. స్ధానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలని వినతి

నర్సింహులపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్ధానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యుటీ తహశీల్దార్ సంజీవకు బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మైదం దేవేందర్ నేతృత్వంలో సోమవారం వినతి అందచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఎన్నికలప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఎకరం ఒక్కంటికి రూ.7500ల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.15వేలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 9నెలలౌతున్న రైతులకు వానకాలం పంటకు రైతు బంధు ఇవ్వకుండా దాటవేత దోరణి ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను మోసం చేయకుండా వెంటనే రైతు బంధు నిదులు రైతుల ఖాతల్లో జమచేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు బండి రమేష్, సత్తిరెడ్డి, లింగారెడ్డి, సర్వార్ పాష, గుజి వీరస్వామి, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఖాలు నాయక్, నవీన్, అంకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## జోనల్ స్థాయి క్రీడా పోటీలలో ఎల్ఎఫ్ఎస్ విద్యార్థి

కోరుట్ల, ప్రభాతవార్త




ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలలో భాగంగా జగిత్యాల ఎస్‌కెఎన్ఆర్ స్టేడియంలో ఈ నెల 19న నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి జె.షణ్ముఖ తేజ అండర్-14 విభాగంలో లాంగ్ జంప్ క్రీడల్లో మొదటి స్థానం కైవసం చేసుకొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తన ఆట తీరుతో ఉత్తమ ప్రతిభ కనబర్చిన షణ్ముఖ తేజను స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ అభినం దించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, పీఈటీ గౌతమి, అనసూర్య, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి పున్వరైభవం

### -ఘనంగా రుద్ర హోమం

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలో గత కొన్ని నెలల క్రితం ఆలయ పూజారి, నిర్వాహకులు శివలింగం శివైక్యం కావడంతో ఆలయం కళతప్పి పోయింది. భక్తులు రాక తగ్గిపోవడం, పూజారి చనిపోవడంతో ఆవేదనకు గురైన శివుని భక్తులు ఆలయ పునరి న్నర్మాణానికి నడుం బిగించారు. పేరు, ప్రతిష్టల కోసం పాకులాడకుండా శివాలయం పేర వాట్సాప్ సామాజిక మధ్యమం ద్వారా సమూహంగా ఏర్పడి ఆలయ యాజమాన్యంతో మాట్లాడి ఆలయానికి భక్త జన సహాకారంతో కలర్స్, వాటర్ ట్యాంక్, హనుమాన్ ఆలయం చుట్టు రైలింగ్ కంచె ఏర్పాటుతో పాటూ ఆలయ పూజారిని ఏర్పాటు చేశారు. ఆలయంలో రోజు పూజలు నిర్వహణలో భాగంగా ఆలయంలో బ్రహ్మణోత్తములచే మహారుద్ర హోమం నిర్వహించారు. శివాలయం స ంప్రోక్షణ చేసిన అనంతరం స్వచ్ఛందంగా బ్రాహ్మణ పండితులు పూజలు చేపట్టగా, వేలాది మంది భక్తులు తరలివచ్చి శివున్ని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ హోమంలో పట్టభద్రుల ఎమెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొనగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి, కొయ్యాడి మైపాల్, మ్యాకల రమేష్, మంద రమేష్, మహేందర్‌గౌడ్, జగదీశ్వర్, రమేష్, రాజు, మచ్చ శేఖర్, నాగరాజు, గంగారెడ్డి, గోపాల్, గంగాధర్, శివ, రాజేష్, రాజీవ్, రాంరెడ్డి, జగదీశ్వర్, భూమయ్య, నరేష్, దివాకర్, రాకేష్ నాయక్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేశం లభ్యమైనట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో భద్ర పరిచామని, ఇతరి వివరాలు తెలిస్తే

# అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించాలి

### జిల్లా వైద్యాధికారి సమీయోద్దిన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాల నుండి కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీయొద్దిన్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, అధికారి కార్యాలయంలో అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ డేను పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎండి సమీయుద్దీన్ అధ్యక్షతన సిబ్బందికి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తినే ఆహారంలో ప్రతిరోజు 5 గ్రాముల అయోడైసిడ్ సాల్ట్ ఉండేటట్లు చూసుకోవాలని లేనిచో వాటి వలన వచ్చే దుష్ప్రభావాలకు లోను కావాల్సి ఉంటుందని సూచించారు. అయోడిన్ లోపం వలన గర్భస్రావం, మృత శిశు జననం, అసంపూర్ణ మానసిక, శారీరక పెరుగుదల, గాయిటర్, తక్కువ ప్రజ్ఞ లబ్దిస్థాయి అనగా బుద్ధి మాంద్యత, మరుగుజ్జుతనం, తక్కువ అభ్యసన సామార్థ్యాలు వస్తాయని అందుకే తప్పనిసరిగా ఆహారంలో అయోడిన్ వాడాలని సూచించారు. అయోడిన్ థైరాయిడ్ గ్రంథిలో కీలకంగా వ్యవహరించి టీ3, టి4 థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్‌లను స్రవించడంలో తోడ్పాటు అందిస్తాయి. దీని లోపం వలన హైపో థైరాయిడిజం హైపర్ థైరాయిడిజం వస్తుందని అన్నారు. ప్రజలందరూ అవగాహన పెంచుకొని అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాల నుండి కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎండి సమీయుద్దీన్, డిప్యూటీ డిఎమ్‌హెచ్‌హో డాక్టర్ ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జైపాల్‌రెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్లలోని వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్బంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్‌కుమార్

### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత పిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



# లొత్తునూర్‌లో పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని వెనుగుమట్ల పశువైద్యశాల ఇంచార్జీ పశువైద్య అధికారిణి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు. ఈ సందర్బంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ఇది వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి. వ్యాధి సోకిన పశువు నుండి పశువుకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు 105 ఫారెన్ హీట్ జ్వరం ఉండి నోట్లో నాలుక పైన కాళ్ల గిట్టల మద్య పుండ్లు ఏర్పడి నోట్లో నుండి చొంగ/నురుగు కారుస్తాయి. మేత మేయవు, చూడి పశువులు ఈడు సుకుపోతాయి. పాలిచ్చే పశువులు ఒక్కసారిగా పాల దిగుబడి తగ్గి పాడిరైతులు తీవ్రంగా నష్టపోతారు. కావున 4 నెలలకు పైబడిన దూడలకు టీకాలు తప్పకుండా వేయించి వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సంధ్య, సబ్ ఆర్డినేట్ అజీజ్, గోపాలమిత్ర శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భీమారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2007-08 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్బంగా వీరందరూ 16 సంవత్సరాలకు కలుసుకున్నందుకు ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకొని సంబరపడ్డారు. పిల్లపాపలతో, భార్యభర్తలతో ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగారెడ్డి, గంగాధర్, రాజారెడ్డి, శరత్, మోహన్, శ్యాంసుందర్, విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ డిజె పాటలతో డాన్సులు చేస్తూ పిల్లాపాపలతో ఎంతో సంతోషపడ్డారు. తిరిగి ఎవరి ఇంటికి వాళ్లు వెళ్లిపోతుంటే ఎంతో బాధగా ఉందని మాట్లాడారు.

# పలు కుటుంబాలకు పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని వెల్గొండ, గోపులాపూర్, మద్దునూర్, బుగ్గారం గ్రామాలలో మృతి చెందిన పలు కుటుంబాలను, అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర లక్ష్మి కాలు విరగగా వారిని, అఆనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మృతి చెందిన విలాసాగరపు రవి కుటుంబాన్ని, మాజీ సర్పంచ్ శరత్‌చంద్ర కాలుకు గాయాలై కొద్ది నెలలుగా మంచంపైనే ఉంటున్న ఇంటికి వెళ్లి వారిని, గోపులాపూర్ గ్రామంలో బల్లూరి శ్రీనివాసరావు కూతురు చనిపోవడంతో వారి కుటుంబాన్ని, వెల్గొండ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు పరుమల రాజేశం తల్లి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, మండల యూత్ అధ్యక్షులు కట్ట రాజేంధర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, నాయకులు మూల శ్రీనివాస్‌గౌడ్, గంగాపూర్ మాజీ సర్పంచ్ జగన్, సత్తన్నగౌడ్, మహేంధర్, దశర్తి పూర్ణచందర్, విజయ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కరువు భత్యం వెంటనే విడుదల చేయాలి

### - టిఆర్టీఎఫ్ డిమాండ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తెలంగాణ రాష్ట్రంలో బకాయిపడిన ఐదు విడుతల కరువు భత్యంను వెంటనే విడుదల చేయాలని టిఆర్‌టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు జగిత్యాల జరిగిన సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 2022 జూలై మాసం నుండి ఇప్పటి వరకు ఐదు విడతల కరువు భత్యం అందించాల్సి ఉందని తెలిపారు. తెలంగాణలో ప్రజాపాలన మొదలైన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు కరువు భత్యం ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికీని ఈ ఎన్నికల హామీని ఇప్పటికి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిఎలు విడతల చేయని పక్షంలో పోరుబాటకు ఉద్యోగులు సిద్దపడతారని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు అన్నిటిని త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాయిని విజయానందరావు నాయకులు ఓదెల శేఖర్, గుండ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సాయిని పాపయ్య నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రాష్ట్ర మున్నూరుకాపు సంఘ రాష్ట్ర కార్యదర్శిగా సాయిని పాపయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తర్వులు అందజేశారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామానికి చెందిన పాపయ్యను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా పాపయ్య మాటాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీల కతీతంగా కృషి చేస్తానని సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# గాలికుంటు రోగ నిరోధక టీకాల పంపిణీ

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి గ్రామంలో సోమవారం రోజున వెల్గటూర్ ఎండపల్లి ఉమ్మడి మండలాల డాక్టర్ పి. శ్రీప్రియ ఆధ్వర్యంలో రాజారాంపల్లి గ్రామంలో 147 పశువులకు ఆవులు, ఎద్లు, గేదెలు, లేగ దూడలకు ఉచిత గాలికుంటు రోగ నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీప్రియ, ఎస్. రాజేంధర్ విఎ, నవీన్ ఓఎస్, కుమార్ ఓఎస్, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతు ముసుగులో బీఆర్ఎస్ దొంగ ధర్నా

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్న ప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడంతో పాటు రైతులను తప్పుదోవ పట్టించడానికి చేసే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి స్థానిక విలేకరులతో ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వడం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట ఎంతో మంది అన్నదాతలను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రైతు రుణమాఫీ చేయడం పట్ల బీఆర్ఎస్ నేతలకు మింగుడు పడడం లేదని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి రైతులను నట్టేట ముంచాయని, ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి రైతులకు అవసరమైన ఎరువులను సైతం అందుబాటులో ఉంచలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో అసలు రైతులే లేరని, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే రైతు కండువాలు కప్పుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చౌకబారు ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకొని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో జర్నలిస్ట్ సుదర్శన్‌పై దాడి హత్యాయత్నం చేసిన దుండగులందరిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియూడబ్యూజే ఐజేయు) అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, బూరం సంజీవ్‌లు డిమాండ్ చేశారు. సుదర్శన్‌పై దాడిని ఖండిస్తూ సోమవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ మీడియా (టియూడబ్యూజే ఐజేయు) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి పైన సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో పాల్గొన్నది ఏడుగురు అయితే ముగ్గురినే అరెస్ట్ చేశారని మిగతా నిందితులను కూడా అరెస్ట్ చేయాలని కోరారు. ఈ మద్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడక పోయిన దురుద్దేవంతో కావాలనే కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడారు. ప్రజలకు ప్రభుత్వానిక అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన అడ్డగోలుగా కేసులు పెట్టి కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నాలు చేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మాసు ల ప్రవీన్, మహ్మద్ ఆజీమ్, కోశాధికారి మక్సుద్, సంయుక్త కార్యదర్శి తరి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జొరిగెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చిన్నమైసన్నగారి దేవయ్య గారి దేవవ్వకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 23వేల చెక్కును సోమవారం అందచేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ చేతుల మీదుగా నాయకులు వారికి చెక్కును అందించారు. దేవవ్వ అనారోగ్యంతో ఇటివల ఆస్పత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల కింద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసహాయాన్ని వారికి అందించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అపన్నహస్తం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సోషల్ మిడియా కన్వీనర్ గౌరి శంకర్, మాజి సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, రాజశేఖర్, నాంపెల్లి, చంద్రం యాదవ్, ఎగదండి మహేష్, సంతుగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల్లో అధిక వసూళ్ళపై ఫిర్యాదు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలంలోని మీసేవ కేంద్రాల్లో ప్రజల నుండి అధిక చార్జీలను వసూలు చేస్తున్నారని మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి సోమవారం మల్యాల తహశీల్దార్ కి ఫిర్యాదు చేశారు. వివిధ పనుల నిమిత్తం మీ సేవ కేంద్రాలకు వెళ్ళిన వారి వద్ద ఇష్టారీతీన నిర్వాహకులు చార్జీలను వసూలు చేస్తున్నారని, అధికారులు మీసేవ కేంద్రాల పై తరుచూ తనిఖీలు నిర్వహించి మీ సేవలో ధరల పట్టికను ఏర్పాటు చేయించాలని, అధిక చార్జీలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఈ నెల 23న సిరిసిల్లలో తలపెట్టిన మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత సంఘ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇట్టి సభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొననున్నట్లు తెలిపారు. అలుపెరగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన మాదిగ బిడ్డలమంతా కృతజ్ఞతలుగా గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఆత్మగౌరవ సభలో వేలాదిగా తరలివచ్చి మాదిగ ఉప సంఘాల బలమేంటో తెలియాల్సిన అవసరముందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు పర్చాల్సిన బాధ్యత మాదిగ మంత్రులు, శాసనసభ్యులపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు ఇరిగి సందీప్, శనిగరపు నరేష్, ఎర్రోళ్ల భీమ్రావు, తిరుపతి, అంజయ్య, శివ, శ్రీను, స్వామి, అంజయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శన

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**



ఎల్లారెడ్డిపేట మండలం కిష్టు నాయక్ తండా గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కళా బృందం కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు, స్వచ్ఛదనం పచ్చదనం, సీజనల్ వ్యాధుల పట్ల పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శ రాములు, వంతడుపు గణేష్ తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## నూతన ఉపాధ్యాయురాలుకు పాఠశాలలో ఘనంగా సన్మానం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సాదుల ప్రవళిక ఇటీవల తెలంగాణ రాష్ట్రం ప్రకటిఆంచిన ఉపాధ్యాయ ఫలితాల్లో నూతనంగా ఉద్యోగం సాధించి మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా వచ్చినందుకు మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజికవేత్త రుద్ర రాంప్రసాద్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు ప్రవళికని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఇదే మండలానికి ఉపాధ్యాయురాలుగా రావడం ఎంతో ఆనందకరమైన విషయమని ఇలా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతలదేవి, ఉపాధ్యాయులు రాజేందర్, గోవర్ధన్, దివ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో జర్నలిస్టు డప్పుల కరుణాకర్, నరేష్‌ల తల్లి దేవవ్వ గత ఐదు రోజుల క్రితం మృతి చెందగా, సోమవారం రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి జర్నలిస్టు కుటుంబన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రత్యేక పథకాన్ని అమలు చేసి, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయించి, జర్నలిస్టులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట నాయకులు, మాజీ సర్పంచ్‌లు కదిరే శ్రీనివాస్, రాముల నాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంగళ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్, మహేష్ తదితరులున్నారు.

## దేశ వ్యాప్త కార్మిక సంఘ నిర్మాణం కోసమే విలీనం

**- టియుసిఐ-ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
దేశ వ్యాప్త కార్మిక సంఘ నిర్మాణం కోసమే టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీనమని టియుసిఐ-ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ అన్నారు. జాతీయోద్యమకాలం 1922లో ఎఐటియుసి ఏర్పడిందని, 1947లో ఐఎన్‌టియుసి, 1967 దాకా ఎఐటియుసి వారసత్వాన్ని కొనసాగించామని, రాజకీయ లక్ష్యం, దేశ స్వభావం అవగాహనలో వచ్చిన మార్పులతో 1978లో ఐఎఫ్‌టియు ఏర్పడిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఐఎఫ్‌టియు అనుబంధంగా వివిధ కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని, 26 రంగాల కార్మిక చట్టబద్ధ యూనియన్లను అనుబంధం చేశామని, లక్ష మంది కార్మికులకు సభ్యత్వాన్ని ఇచ్చామని, ఒక బలమైన కార్మిక విప్లవోద్యమ నిర్మాణం కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మోడీ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, సమాన పనికి సమాన వేతనం కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమించాల్సిన బాధ్యత అన్ని కార్మిక సంఘాలపై, కార్మిక వర్గంపై ఉందని, ఆదిశగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దు

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రైతులు దళారులని నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం పెద్దూర్ వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పోందలాని అన్నారు. ప్రభుత్వ నింబందనల ప్రకారం ధాన్యం తీసుకరావలని రైతులకు సూచించారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. టోకెన్ నెంబర్ ప్రకారం ధాన్యం కోనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కల్గకుండా మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కారక్రమంలో ఏఎంసి చైర్మన్ స్వరూప, పెద్దూర్ చైర్మన్ కిషన్ , కౌన్సిలర్



కీర్తన, లింగంపల్లి సత్యనారయణ, భూక్య రెడ్డినాయక్, మాజి ఏఎంసి వైస్ చైర్మన్ రమణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి

**- బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్**

**- బిజెవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 7500 కోట్ల రూపాయలరియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాజీవ్ రహాదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్స రాల తరబడి ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయని కారణంగా 7500 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌సిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే బిజెవైఎం ఆధ్వ ర్యంలో విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి దిలీప్, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, సందీప్, అక్కపల్లి క్రాంతి కుమార్, సంతోష్, విజయ్, ఫహీమ్, వరప్రసాద్ తదితరులున్నారు.

# గ్రూప్ I అభ్యర్థులకు న్యాయం చేయాలి

**- బిజెవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జీవో నెంబర్ 29ని రద్దు చేసి గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కృష్ణ వంశీ డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కృష్ణ వంశీ, మండల అధ్యక్షుడు ఉమేష్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నియామకాలకు విరుద్ధంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్‌లో ఓబిసిలకు ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తూ కేవలం ఓసిలకు మాత్రమే న్యాయం చేసేలా వచ్చిన జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీలారపు పర్వతాలు, దాడి సంతోష్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, ఉప్పు కిరణ్, ఎర్రల శ్రీకాంత్, రమేష్, గుడ్ల సతీష్, పెరిక సాగర్, వంశీ, గదాసి సతీష్, వేణు తదితరులున్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించండి

**- యాదగిరి శేఖర్ రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నా నని, తనకు అవకాశం కల్పించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు అన్నారు. పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గ్రాడ్యుయేట్ వారితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ ఎక్కువగా అయ్యే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో పోరాడుతానని, తనను గెలిపిస్తే టీచర్స్, లెక్చరర్స్ కు 10లక్షలు, ఇన్సూరెన్స్ ఇప్పిస్తానని, నిరుద్యోగులకు 3వేల జాబ్ కార్డు, కాలేజీలకు రియంబర్స్ మెంట్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్, డైరెక్టర్ కృష్ణప్రియ, ట్రస్మాసభ్యులు, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్ తదితరులున్నారు.

## -ఎన్ఈపి అమలు చేయవద్దని అదనపు కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నూతన జాతీయ విద్యా విధానం 2020ను అమలు చేయవద్దని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయడం ద్వారా యూజిసి నిధులు వస్తాయని, ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, నేడు దేశంలో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తునన్నారని ఆయన విమర్శించచారు. యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్స హించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నదని, తక్షణమే జాతీయ నూతన విధ్యా విధానాన్ని ఉప సంహరించుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, గాజుల వినయ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంతటి అన్నయ్య గౌడ్ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును సోమవారం గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, తనయులు కాంగ్రెస్ యూత్ నాయకులు అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, అభి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు.




## దుబాయ్‌లో సిరిసిల్ల నేత కార్మికుడికి అరుదైన గౌరవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల నేత కాళకారుడు వెల్ది హరిప్రసాద్‌కు దుబాయిలో అరుదైన గౌవరం దక్కింది. నేతకళకారుడు హరిప్రసాద్ అద్బుత ప్రతిభను దుబాయిలో అవిష్కరించారు. దుబాయి పద్మశాలి దుబాయి అసోసియోషన్ అద్వర్యంలో హరి ప్రసాద్‌ను అసోసియోషన్ మూడవ వార్షికోత్స వంకు అహ్వానించారు. సోమవారం అసోసియోషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభలో హరిప్రసాద్ మగ్గంపై రూపోందిచిన కళానైపుణ్యాలను అవిష్కరించారు. జీ 20లోగాను వస్త్రం, దేశ ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటం దుబాయిలో అవిష్కరించారు. తన ప్రతిభను గుర్తించి దుబాయి అసోసియోషన్ వారు ఘనమైన సన్మానం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు అడగ్గానే బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్

**- కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాఠశాలకు రావడానికి సరైన సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇటీవల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మోడల్ స్కూల్ సందర్శనకు వచ్చిన సందర్భంగా విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ విప్‌కు సమస్యను తెలియజేయగా, వెంటనే స్పందించి డిపో డిఎంతో మాట్లాడి బస్సును సరైన సమయానికి పంపించాలని, అదనంగా ఒక బస్సు నడపాలని ఆదేశించారు. డిపో మెనేజర్ స్పందించి సరైన సమయానికి బస్సు సౌకర్యం కల్పించారు. సమస్యలను చెప్పగానే పరిష్కరించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సులబ్ కాంప్లెక్స్ కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సులబ్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 5వేల రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని సింగరేని కాంట్రాక్టు కార్మిక నాయకుడు శనిగల శ్రీనివాస్, కోట వెంకన్నలు డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ ఆఫీస్ ముందు కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. సులబ్ కాంట్రాక్టు కార్మికుల లిస్ట్ ఇప్పటి వరకు పంపకపోవడం నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. దసరా పండుగ అయిపోయినప్పటికీ ఇప్పటి వరకు బోనస్ సుబల్ కార్మికులకు ఖాతాల్లో వేయకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కార్మికులకు తక్షణమే సింగరేణి యాజమాన్యం 5వేల రూపాయల బోనస్, వెంటనే కార్మికుల ఖాతాలో జమా చేసే బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య, సమ్మయ్య, బాలయ్య, శ్రీకాంత్, రాధా, రవి, దామోదర్ తదితరులున్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం
## పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం
## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్
## విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

విధి నిర్వహణలో,దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్‌డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు.పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్,ఎస్పీ పోలీస్ అధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుందని అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం అన్నారు.ఈ సమాజం కోరుకునేది శాంతి,స్థిరత్వం,అభివృద్ధి,పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ సామాజిక దుర్మతలను పారద్రోలడం వరకు పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడు కార్య దీక్షతో సేవాతత్పరతతో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్‌డేను ఘనంగా నిర్వహిస్తోంది.అమరవీరుల అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.రాష్ట్రం డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీస్ విధులు,సాంకేతిక వినియోగం,ప్రజారక్షణలో పోలీసుల సేవలు,ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది.విద్యార్థులకు ఆన్‌లైన్ నందు వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్ ,ఫోటోగ్రఫీ,రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ మనం ఈ యొక్క సొసైటీలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి కారకులైనటువంటి బోర్డర్స్‌లో పనిచేస్తున్నటువంటి సైనికులు గాని,సొసైటీలో 24 గంటలు పనిచేస్తున్నటువంటి పోలీస్ వారే కారణం.పోలీస్ అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజావసరాల కోసం,సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లో పోలీస్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందన్నారు.అక్టోబర్ 21 నుండి 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది అభినందనీయమని అన్నారు.విధి నిర్వహణలో అమరులైనటువంటి వారికి వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్ కావచ్చు జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు,డిఎస్పీలు రవీంద్రకుమార్,రఘుచందర్,ఉమా మహేశ్వరరావు, రంగారెడ్డి,డిసిఆర్బీ,సిసిఎస్,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లక్ష్మినారా యణ,రఫీక్‌ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్‌కుమార్ రామకృష్ణ, వేణు,సిఐలు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి ,రవి, నిరంజన్‌రెడ్డి, సురేష్, ఎస్సైలు,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు

### - అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపల్లి సర్కిల్‌లోని పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్,ఓదెల మండలాల్లో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర జివి.శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వా వివరాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసిన ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, పిఎసిఎస్ సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు, మానిటరింగ్ అధికారులు తదితరులున్నారు.



# ప్రభుత్వ కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి జూనియర్ కళాశాలను ఒకప్పుడు గ్రామ కమిటీ



అభివృద్ధితో కళాశాలను నడిపించామని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చందుర్తి ఒకే మండలంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తాను ఈ కళాశాలను కమిటీకి జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించానని గుర్తు చేశారు. ఈ కళాశాలకు తనకు ఎనలేని అనుబంధం ఉందని అన్నారు. త్వరలోనే కళాశాలలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కళాశాల ప్రహారీ నిర్మాణంతోపాటు మొదటి అంతస్తులోని మరమ్మత్తులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని అన్నారు. బోరు బావికి రెండు రోజుల్లోగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డిసిసి కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, గుగ్గిళ్ల వెంకటేష్, గంధం మనోజ్, కొమిరె గంగాధర్, అరవింద్, సన్నీతోపాటు కళాశాల అధ్యాపకులు తదితరులున్నారు.

# ఎట్టకేలకు వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### కేంద్రాల్లోని ధాన్యం సకాలంలో తరలింపు జరుగుతుందా

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో ఎట్టకేలకు వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున తహశీల్దార్ ఎం రమేష్, ఎంపిడీఓ ఎండీ ఖాజామోయినుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ జంగవెంకటరమణారెడ్డి, వ్యవసాయ అధికారి టి రమ్యశ్రీ, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్‌లు కలిసి సుందరగిరి, చిగురుమామిడి, బొమ్మనపల్లి, ఇందుర్తి గ్రామాల్లో ప్రారంభించారు. గత వారం రోజుల నుండే కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని తెచ్చి ఉంచారు. ఇప్పటి వరకు సెంటర్ ఇంచార్జీలు కానీ, గన్ని సంచులు కానీ, మిల్లుల కెటాయింపు ఇంకా జరగలేదని సమాచారం. ఓ వైపు వర్షాలతో భయపడుతున్న రైతుల్లో కేంద్రాల్లోని ధాన్యాన్ని సకాలంలో తరలిస్తారా, జాప్యం చేసి వర్షానికి తడవకుండా ఏవైనా సౌకర్యాలు కల్పిస్తారా అనే సందేహాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇక ధాన్యం విక్రయ అనంతరం నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారా ? లేదా బినామీల ఖాతాల్లో జమ చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తారా అని రైతులు, కౌలు రైతులు జంకుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రూ: 2320, కామన్ గ్రేడ్ ధర రూ: 2300తో బాటు ఈ సారి సన్నాలకు రూ: 500 బోనస్ ధరగా ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు, సిబ్బంది, ఐకేపీ సీసీలు ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వీవో కమిటీ మెంబర్లు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

**-పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఫ్లాగ్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు. అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కమీషనర్‌తో పాటు ఇతరల పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా 200 మందికిపైడా పారా మిటిటరీ,



రాష్ట్ర పోలీసులు అమరుల య్యారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. వారి సమస్యలు తెలుగుకునానరు. అట్టి సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- చిన్న కల్వల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మండలంలోని చిన్న కల్వల వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, టెంట్, తాగునీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి ట్రాక్ సీక్ జనరేట్ చేయాలని, రైతులకు



48గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్‌లతో కరీంనగర్‌కు కాంస్యం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్‌లో కరీనంగర్‌కు శాఖకు కాంస్య పథకం దక్కింది. రాష్ట్ర ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో సోలీసు డ్యూటీ మీట్ ఏర్పటు చేశారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన డ్యూటీ మీట్‌లో పథకాలు పొందిన సోలీసులకు రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ హైదరబాద్‌లో నిర్వహించారు. దీనిలో భాగంగా ఫొటోగ్రఫీ విభాగంలో కరీంనగర్ సిఐడి కానిస్టేబుల్ కాసుల శ్రీనివాస్ ఎంపికయ్యారు. వచ్చే నెలలో జార్ఖండ్ లో నిర్వహించే ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌లో శ్రీనివాస్ పాల్గొననున్నారు. కాంస్య పథకం పొందిన శ్రీనివాస్‌కు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఐజి అవినాస్ మహంతి కాంస్య పథకం అందజేశారు.

## నూతన వీసీకి శుభాక్షాంక్షలు తెలిపిన సుప్మా కార్యవర్గం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :



శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఉమేష్ కుమార్‌ను శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య అసోసియేషన్(సుప్మా) తరుపున కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో డిగ్రీ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదా రామకృష్ణ, సుప్మా అధ్యక్షుడు వెంటకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్, అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి, అపూర్వ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వేణు, శిఆని డిగ్రీ కళాశాల అకడమిక్ అడ్వైజర్ సతీష్, వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కృష్ణ, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, తదితరుల పాల్గొన్నారు.

## న్యాక్ గుర్తింపు కోసం కృషి చేస్తా

**-వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్**

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



న్యాక్ గుర్తింపు కోసం కృషి చేస్తానని కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ అన్నారు. సోమవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించి అనంతరం మాట్లాడుతూ అన్ని రంగాల్లో శాతవాహన యూనివర్సిటీనీ రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. కొత్త కోర్సులు తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, ఏఆర్‌లు, ఆధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్లు కేటాయించి, ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 33 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## గడువులోగా ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అదికారులను అదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 149 దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ , డిఆర్‌డివో శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా సదరణ్ డ్రామా పోటీలకు పారమిత విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :



సౌత్ ఇండయా సదరణ్ డ్రామా ఫెస్టివల్ కోసం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించిన కస్సైన్స్ డ్రామా పోలీటలలో భాగంగా స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం బెంగుళూరులో జరిగిన సౌత్ ఇండియా సదరణ్ డ్రామా పెస్టివల్ పోలీలకు అర్హత సాధించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాములు బాలాజీ తెలిపారు. ఇట్టి పోటీలలో గెలుపొందిన అమితేశ్వర్, అర్జున్, సంప్రీతి, శ్రీనిధి, సమీక్ష, సుహృత, అనుశ్రీ, నాగ జైత్ర, విద్యార్థులబృందంను పారమిత పాఠశాలల అధినేత ఇనుగంటి ప్రసాదరావు, ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాటిక పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, టియస్వి రమణ, ప్రధానోపాధ్యాయులు బాలజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాద్, గైడ్ టీచర్, నాటక డైరెక్టర్ బాలస్వాతి, డాన్స్ మాస్టర్ మధుకర్, చిత్రకారుడు మోహన్, చిరంజీవి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సెస్ డైరెక్టర్

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండలంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సోమవారం సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా సమస్యలపై వినతి పత్రాన్ని అంద జేశారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో సెస్ సేవా సదన్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరడం జరిగిందని అన్నారు. మండలంలోని పలు విద్యుత్ సమస్యలపై ప్రభుత్వ విప్‌తో చర్చించడం జరిగిందని తెలిపారు. సెస్ ఏఈ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఎల్ఐసి ఏజెంట్ల శాంతియుత నిరసన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఆల్ ఇండియా లియాఫి 1964 పిలుపు మేరకు ఆఫీస్ పనులకు, పాలసీదారుల సేవలకు ఆటంకం కలగకుండా జమ్మికుంట ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి రెండు గంటల వరకు ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. 1.10.2024 నుండి ప్రవేశపెట్టిన కొత్త పాలసీలకు పూర్వం ఇచ్చే కమిషన్ కొనసాగించాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, లక్ష ఎస్ఏ పాలసీలను పునరుద్ధరించాలని, పాలసీలపై ప్రీమియం తగ్గించాలని ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు ఎం. సంపత్ రావు, ఎగ్గేటి



కుమారస్వామి, కొండ తిరుపతి, సమ్మయ్య, రాంబాబు, శ్రీమన్నారాయణ, రాజు, రాజశేఖరం, శ్రీనివాస్, తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న గుడిమల్ల బలరాం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2024 కార్యక్రమాన్ని హైదరాబాద్ కు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటి అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారు హైదరాబాద్ లోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో ఆదివారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. 33 జిల్లాల నుండి టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎన్నిక కాబడిన 50 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సొసైటి ఛైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ ముఖ్య అతిధులు టీచర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేస్తూ



సన్మానించారు. అవార్డు అందుకున్న సందర్భంగా గుడిమిల్ల బలరాంను జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బెట రవీందర్, కుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# సమావేశానికి హాజరైన హామాలీ సంఘం కార్మికులు

**భారత ప్రభుత్వ భవిష్యనిధి పథకంలో.. హామాలీ కార్మికులు భాగస్వామ్యం కావాలి.. కమీషనర్ తానయ్య..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వం కార్మికులకు, అసంఘటిత కార్మికులకు పలు సంస్థలలో పనిచేస్తున్న రోజువారి కార్మికులకు ఎక్కడైతే 20మంది సభ్యులకు పైగా ఉంటారో.. వారందరు భారత ప్రభుత్వ భవిష్యనిధి (ప్రావిడెంట్ ఫండ్)లో భాగస్వామ్యం కల్గి ఉండాలని, ఎవరి వద్దనైతే కార్మికులుగా పనిచేస్తున్నారో.. యజమానులు తప్పనిసరిగా హామాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ చెల్లించాలని కరీంనగర్ ఉద్యోగ భవిష్యనిధి సంస్థ కమీషనర్ తానయ్య యజమానులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో జిల్లా తెలంగాణ హామాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హామాలీ సంఘం అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హామాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టర్లలో బస్తా కామన్ రేట్ విధానం ప్రకటించాలని సామ్రాజ్యం డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కార్మిక చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని, పనిచేసే చోట హామాలీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు భద్రత, భరోసా లేకుండా పోయిందని సామ్రాజ్యం తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, కేంద్ర ప్రభుత్వ ధ్వంద వైఖరి విధానాల వల్ల కార్మిక చట్టాలను కాలరాస్తూ, రాష్ట్రంలో కాంట్రాక్ట్ (టెండర్) విధానం వ్యవస్థ తీసుకురావడంతో ఆయా గోదాంల యజమానులు వలస కార్మికులతో తక్కువ రేటు (కూలీ) చెల్లించి పనులు చక్కపెట్టుకుంటున్నారని, దీనితో స్థానిక హామాలీ కార్మికుల కడుపు కొడుతున్నారని, సామ్రాజ్యం ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్త కామన్ రేట్ విధానం ప్రకటించాలని



ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్మిక క్షేత్రమైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హామాలీ కార్మికులు బరువులు, బస్తాలు మోస్తూ.. వారి జీవితాలకు భరోసా లేకుండా యజమానుల ఒత్తిడితో చాలిచాలని వేతనాలతో వారు బ్రతుకులు వెల్లబోస్తున్నారని సామ్రాజ్యం అన్నారు. ప్రభుత్వ రంగ గోదాంలైన ఎస్‌డబ్ల్యూసి, సిడబ్ల్యూసి, వేర్‌హౌస్ గోదాంలలో పనిచేస్తున్న హామాలీ కార్మికులకు సైతం యజమానులు పిఎఫ్ చెల్లించడంలేదని సామ్రాజ్యం ఆందోళన వ్యక్తం చేసారు. ఈ హామాలీ కార్మికుల సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా బాధ్యులు మోహన్, ఉపాధ్యక్షులు మధు, కరీంనగర్ రైల్వే అధ్యక్షులు కాశెట్టి లచ్చన్న, రమేష్, పెద్దపల్లి జిఎంఆర్ గోదాం చిప్ప రాజు, పెద్దపల్లి ఎఎంసి గట్టయ్య, పెద్దపల్లి రైల్వే హామాలీ సంఘం నాయకులు సతీష్, శ్రీశైలం, రాజు, భారత నాస్తిక సంఘం అధ్యక్షులు జీడి సారయ్య, సౌత్ సెంట్రల్ రైల్వే కార్మిక సంఘం అధ్యక్షులు యాదవరెడ్డి, భవత్ పోలు రాజశేఖర్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు ఆవాల హరిబాబు, వరంగల్ అధ్యక్షులు యాకన్న, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల హామాలీ కార్మిక అధ్యక్ష, కార్యదర్శులతో పాటు వెయ్యి మందికి పైగా హామాలీ కార్మికులు ఈ సభలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం రూపునారాయణ పేట నుండి విలాసాగర్ వరకు మానేరు నది వంతెన 80 కోట్ల నిధుల మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు చిత్రపటానికి ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓదెల మండలంలోని రూపునారాయణ పేట నుండి విలాసాగర్ వరకు హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం 80 కోట్ల రూపాయలు మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేసినందుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పెద్ద ఎత్తున పోత్కపల్లి గ్రామంలోని శివాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు భారీ ర్యాలీ తీసి ఎమ్మెల్యే విజయ రమణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని, అదే విధంగా ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిజమవుతుందని, రెండు దశాబ్ధాల కల విజ్జన్న చొరవతో నెరవేరుతుందని అన్నారు. అదే విధంగా మండల ప్రజల తరపున ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపిలు అంబాల కొమురయ్య, పిట్టల రవి కుమార్, మాజీ సర్పంచులు ఆకుల మహేందర్, అంకం రమేష్, పడాల రాజు, మాజీ ఎంపిటిసిలు నీర్ల శ్రీనివాస్, రాగిడి రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సదాశివు, గుంటి సదయ్య, రెడ్డి రజనీకాంత్, కట్కూరి సమ్మిరెడ్డి, కంకణాల భాస్కర్ రెడ్డి, ఇటుకబట్టి సదానందం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో సాకేత విద్యార్థికి బంగారు పతకం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



హైదరాబాద్ లోని జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో అక్టోబర్ 20. 2024 న జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలో సాకేత హైస్కూల్ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాకేత హైస్కూల్ కు చెందిన ఎండి. అనాస్ అనే విద్యార్థి 92 కేజీల విభాగంలో బంగారు పతాకాన్ని సాధించి పాఠశాలకు ప్రశంసలు తెచ్చిపెట్టాడు. అనాస్ సాధించిన విజయానికి స్కూల్ డైరెక్టర్ మంజుల, ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. స్కూల్ ఫౌండర్, డాక్టర్ డి. వేణుగోపాల్, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రాణించడం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఆడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి సిహెచ్ నాగిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు వీరూ, మనోజ్, సిబ్బంది అనాస్ ను అభినందించారు.

## విలాసాగర్ లో ఇంటింటికి బిజెపి సభ్యత్వం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి ఆన్‌లైన్ లో బిజెపి సభ్యత్వాలను నమోదు చేశారు. బిజెపి ఆన్‌లైన్ సభ్యత్వంలో భాగంగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సోమవారం పోలింగ్ బూత్ అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సభ్యత్వ మండల కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దేవులపల్లి నవీన్, ఎంగిలి ప్రభాకర్, ముంజల రాజేష్ తదితరులు గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గ్రామస్థులకు వివరించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కమలాపూర్ విద్యార్థులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ అక్టోబర్ 20.2024 కమలాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో వివిధ విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచారు. సంగీత సీఈసీ మొదటి సంవత్సరం అండర్ - 17 వాలీబాల్ లో ప్రథమ స్థానం రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైంది. నాగమణి ఎంపిసి ప్రథమ సంవత్సరం ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో, ద్వితీయ స్థానం వినీల్ కుమార్ ఉమ్మడి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. అండర్ - 17 కేటగిరి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అనిత, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ... విద్యార్థులు అకడమిక్స్, స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్‌లో ప్రతిభ కనబరిచి గర్వపడేలా చేశారు. మేము విద్యార్థులను వివిధ కార్యకలాపాలలో పాల్గొనడంలో ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.



# మహిళా అభ్యున్నతికి పాటు పడటమే మన ప్రభుత్వ లక్ష్యం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మహిళా అభ్యున్నతికి పాటు పడటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కాంప్లెక్స్ లో ఇందిరా మహిళా4 శక్తి క్యాంటీన్ను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే వంట గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంట వంటి పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళా గ్రామ సంఘాలు లాభాల బాటలో పయనిస్తున్నాయని, తద్వారా ఆయా సంఘాల సభ్యులకు మేలు జరుగుతుందని అన్నారు. ఐకెపి ద్వారా వివిధగా మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. గత 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. పేదల, మహిళల పక్షపాతిగా సిఎం రేవంత్ రెడ్డి మహిళల కోసం మరిన్ని పథకాలు తీసుకు రావడానికి ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ప్రతి గ్రామంలో దాదాపు 70శాతం మంది రైతులకు పైగా రుణ మాఫీ జరిగిందని, మిగతా వారికి మరో నెల రోజుల్లో మాఫీ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు సెంటర్లలో వడ్ల కటింగ్తో రైతులు దారుణంగా మోసపోయి నష్టపోయారని చెప్పారు., అలాంటి పరిస్థితి లేకుండా తాను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి రైతులకు ఎంతో మేలు చేస్తున్నట్లు, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేదలకే ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరిగిన సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ప్రజా రక్షణ, శాంతి భద్రతలే లక్ష్యంగా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పని చేస్తూ అమరులైన వారందరినీ స్మరించుకుందామని గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు అన్నారు. సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ముందు కుర్సం బాపు సమాధి వద్ద పోలీసు అధికారులు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళి అర్పించి మాట్లాడారు. 1999 అక్టోబర్ 21నాడు దొబ్బల పాడు వాగు వద్ద మావోయిస్టు పేల్చిన ల్యాండ్ మైన్ సంఘటనలో గోదావరిఖని టూటౌన్ కానిస్టేబుల్ కురుసం బాపు అమరత్వం పొందడం జరిగిందని అన్నారు. అలాగే ఇతనితోపాటు ఆర్ఎస్ఐ సంజీవ రెడ్డి, పిసి లక్ష్మిరాజ్యం, ఎఆర్ పిసి రవి కుమార్ చనిపోవడం జరిగిందని అన్నారు. కుర్సం బాపు 1993 బ్యాచ్ కానిస్టేబుల్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారని, నీలంపల్లి వాస్తవ్యుడని తెలిపారు. ఈ సంఘటన జరిగినప్పటి నుంచి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రాణ త్యాగం చేసిన వారందరికీ నివాళులు అర్పించేందుకు అమరుల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు.



ఎస్ఐలు ఎండి.ఫరీద్, అహ్మ దుల్లా, హెడ్ కానిస్టేబుల్ జి.కృష్ణా రెడ్డి, దాసరి ప్రవీణ్, భార్గవ్, వెంకటేష్, రాంచందర్, రాజయ్య, కనకయ్య, రాజమణి తదితరులున్నారు.

# కరాటే ప్రతీ ఒక్కరూ శిక్షణ తీసుకోవాలి

**- గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్**

**- విజయవంతం ఎస్జిఎఫ్ టోర్నమెంట్**

**- రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు 48 మంది ఎంపిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆత్మరక్షణకై కరాటేలో ప్రతీ ఒక్కరూ శిక్షణ తీసుకోవాలని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ అన్నారు. గోదావరిఖనిలోని సింగరేణి ఆర్సిఓఎ క్లబ్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టోర్నమెంట్, రాష్ట్ర స్థాయి పోటీలు సెలక్షన్స్ విజయవంతంగా జరిగాయి. జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ నేతృత్వంలో సెలక్షన్స్ నిర్వహించారు. పోటీలను గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే క్రీడతో ఆత్మ విశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. అనంతరం సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి మాట్లాడుతూ క్రీడలలో ప్రతిభ చాటిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. అనంతరం గెలుపొందిన కరాటే క్రీడాకారులకు బంగారు, వెండి పతకాలను అందజేశారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో బాలికలు మనస్విని, అద్వైత, వర్షిని, సహస్ర, శ్రుషిత్, శాన్వి, ముక్తశ్రీ, సహస్ర, శ్రీనితి, సహస్ర, సునీహ, సుల్తానా, బాలుర విభాగంలో మణిదీప్, శ్రీరాజ్, భవ్యసాయి, కృషిత్, ప్రీతం చౌహాన్, విశ్వక్సేన్, రిశ్వంత్, అబ్దుల్ ముజాహిల్, రిషికేష్, శౌర్య ప్రభులు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో బాలికలు శ్రీవైష్ణవి, భవిత, హాసిని, శ్రీజ, రక్షిత, ఆయుష్మని, సహస్ర , త్రిషిక, రక్షిత, శ్రీహిత రాజ్, అక్షయ, బాలుర విభాగంలో సాత్విక్, ఆదిత్యతేజ్, శ్రావణ్ కుమార్, శివ, దివాన్ష్, నివాస్, శ్రీచరణ్, అఖిల్, విగ్నేష్, సాత్విక్, శశాంక్ ఎంపికయ్యారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ తగరపు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ అబ్జర్వర్స్ విజయ్, జావిద్, సీనియర్ కరాటే మాస్టర్లు కరాటే శ్రీనివాస్, పసునూటి శంకర్, కొండ్ర నాగరాజు, రచ్చ శ్రీనివాస్, భవానీ, పరమేశ్వర్, పెద్దపల్లి యాదగిరి, గౌరు రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, మన్సన్తోపాటు కరాటే క్రీడాకారులున్నారు.

# కల్వచర్లలో నిర్మిస్తున్న రైస్ మిల్లు అనుమతి రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణవేణి పాఠశాల ఎదుట గృహాల సముదాయంలో రైస్ మిల్లు నిర్మిస్తున్నారని, వెంటనే అనుమతి రద్దు చేసి, పనులను నిలిపివేయాలని గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొన్నేళ్లుగా నివాసాలు ఉంటున్న ఇళ్ల మధ్యలో రైస్ మిల్ ఏర్పడితే దాని నుంచి వచ్చే దుమ్ము, ధూళితో అనారోగ్యాల పాలవుతామని, పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బ తింటాయని అన్నారు. వెంటనే స్పందించి చర్యలు చేపట్టి తమ ప్రాణాలు కాపాడాలని అదనపు కలెక్టర్కు విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రభాకర్, సదాశివ, సత్యనారాయణ, మల్లయ్యతోపాటు పలువురు ఉన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

### దళితుల ఐక్యత కోసమే
## మాలల మహాపాదయాత్ర

**- జైభీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కట్టెకోల మధు**

**- పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితులు ఐక్యత కోసం మాలల మహాపాదయాత్రను చేపడుతున్న జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కట్టెకోల మధు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మహా పాదయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అక్టోబర్ 25 నుంచి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి నవంబర్ 11న పాదయాత్ర చేరుకుంటుందని పేర్కొన్నారు. నవంబర్ 11న పాదయాత్ర పెద్దపల్లికి వస్తున్న సందర్భంగా మాల సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసా రాజు, కాసర్ల సాంబ శివ రావు, మాదాసు చంద్రు, ప్రభాకర్, మహేందర్, అంబటి లక్ష్మీనారాయణ, కట్టెకోల రామ్మూర్తి, గంధం కుమారస్వామి, నగేష్తోపాటు తదితరులున్నారు.

## సిపిఆర్పై విద్యార్థులకు అవగాహన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గుండె సిపిఆర్పై పట్టణంలోని స్థానిక శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థినీలకు కరీంనగర్ మెడికల్ ఆసుపత్రి వారు అవగాహన కల్పించారు. కార్డియో పల్మోనరీ రిస్సిటేషన్ అవగాహన ఉంటే గుండె సంబంధిత వ్యాధి వచ్చి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చని శ్రీవాణి డిగ్రీ కళ్యాశాల ప్రిన్సిపాల్ బందారి కమలాకర్ అన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు 120 మందికి సిపిఆర్పై శిక్షణ అందించారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మెడికవర్ చేస్తున్న సేవలను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రోహిణి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## అయోడిన్ ఉప్పునే వాడండి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అయోడిన్ ఉప్పునే వాడాలని, అయోడిన్ లోప రుగ్మతలను అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలోని సెమినార్ హాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి రోజు తీసుకునే ఆహారంలో సూక్ష్మ మూలకం అయిన అయోడిన్ చాలా ముఖ్యమైందని, ఈ అయోడిన్ సూక్ష్మ ఖనిజం జీవ క్రియ రేటును సమతుల్యం చేస్తూ థైరాయిడ్ ఉత్పత్తిని నియంత్రిస్తూ, ప్రొటీన్ జీవ క్రియలలో సహాయయ పడుతూ, మెదడు అభివృద్ధికి, ఎముకల పెరుగుదలకు సహాయ పడుతుందని అన్నారు.ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, ప్రిన్సిపల్ గణేషన్, వైస్ ప్రిన్సిపల్ అశోక్, జిల్లా ప్రోగ్రాం అధికారి కోర్డినేటర్ 2 మధుసూదన్, అధ్యాపక బృందం ఉన్నారు.

# కబ్జాదారుల నుండి బ్రాహ్మణకుంట శిఖం భూమిని కాపాడాలి

- నీటిపారుదల శాఖ ఎ.ఇ., డి.ఇ., లను తక్షణమే సస్పెండ్ చేయాలి
- రి సర్వే చేసి ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ నిర్ణయించాలి
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడి నీటి పారుదల శాఖ ఎ.ఇ. రాఘురాం, డి.ఇ., రూప్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణకుంట శిఖం భూమి చెరువులో ఆరు ఎకరాల భూమిని పట్టా చేసుకోవడానికి నాలుగు ఎకరాలు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్నిరకాలుగా కబ్జా చేసుకోవడానికి సహకరించిన ఇరిగేషన్ శాఖ ఎ.ఇ. రఘురాం,,డి.ఇ., రూప్‌లను సమగ్ర విచారణ చేసి సస్పెండ్ చేయాలని కోరారు. కబ్జాకు గురి అయిన భూమి కాపాడి బ్రాహ్మణకుంటలో రి సర్వే నిర్వహించి దొంగచాటున కాకుండా చొప్పదండి ప్రజల ముందు ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లను నిర్ణయించి హద్దులు పెట్టాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ రెండు రోజులలో సమగ్రంగా పరిశీలన చేసి రిపోర్టు ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ అధికారికి అదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రాహ్మణకుంట శిఖం భూమిని కాపాడాలని అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పెడచెవినా పెడుతున్నారని ప్రజావాణిలో అందోళన వ్యక్తం చేశారు. పేరుకే ప్రజవాణి తప్ప రెవెన్యూ సమస్యలపై ఇచ్చిన ఏ ఒక్కటి పరిష్కారం కావడం లేదని అన్నారు. బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లపై తప్పుడు రిపోర్టులు తప్పుడు హద్దులు నిర్ణయించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల రిపోర్టుల ద్వారా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి చెరువు శిఖం భూమిని కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్‌గా మార్చి ప్లాట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మరొకరు ఆరు ఎకరాల పట్టా చేసుకున్నారని శిఖం భూమిలో పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న నీటిపారుదల శాఖ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండడం సిగ్గుచేటని విమర్శించారు. వీటిన్నటికి సహకరించిన నీటి పారుదల శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శిఖం భూమిని కబ్జాల నుండి కాపాడాలని పిర్యాదు చేస్తే నీటి పారుదల శాఖ అధికారులు ఎంక్వైరి కోసం వచ్చి రియల్ ఎస్టేట్ వారితో కబ్జాదారులతో కలిసి చెరువు శిఖం భూమిని పరిశీలన చేయడం ఎంతవరకు సబబో ప్రజలు మేదావులు ఆలోచించాలని అన్నారు. బ్రాహ్మణ కుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీనిపక్కన్నే శిఖం భూమి సర్వెనెంబరు 300లో ఫ్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ డి.ఇ. ఎ.ఇ., లకు ఫిర్యాదు చేసిన పట్టించు కోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు.పక్కనే ఉన్న సర్వెనెంబరు 301 ఇతర సర్వెనెంబర్ల యజమానులు చెరువు శిఖం భూమిని సుమారు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆరోపించారు.కుంట శిఖం భూమిలో కొంతమందికి ఆరు ఎకరాల పట్టా ఇవ్వడం ఎంత దుర్మార్గమని అన్నారు. దొంగపట్టాలపై సమగ్ర విచారణచేసి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఎస్ఇ ఆశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎంక్వైరి చేయడంతో అధి కారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.తక్షణమే చర్యలు తీసు కోకుంటే అందోళన చెపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కమిటి సభ్యులు ప్రశాంత్‌కుమార్, భద్రినేత తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## పాత రహదారి సర్వే చేసి హద్దులు చూపాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని దేవాలయాలకు వేళ్లేందుకు పాత రహదారిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటి కార్య నిర్వహకుడు చీకట్ల లచ్చయ్య కోరారు. ఈ మేరకు సోమవారం దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌ను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న రహదారి లేకముందు పూర్వపు నక్షా బండ్లబాట త్రోవ ఉండేదని ఆ త్రోవ ద్వారానే రకపోకలు జరిగాయని ప్రస్తుతం ఆ త్రోవ అక్రమణకు గురైందని తెలిపారు. తక్షణమే తహసీల్దార్ దీనిపై సర్వే చేయించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మిమద్దతు ధర పొందాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ మేరకు మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, భూపాలపట్నం, వెదురుగట్ట, చొప్పదండి గ్రామాలలో సహాకార సంఘం, ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని ఎలాంటి ఇబ్బంది ఉన్నతాను స్పందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఆద్వర్యంలో అన్నదాతలకు అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తున్నారని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, నాయకులు గుర్రం ఆనందరెడ్డి, పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త:




విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై ఉదయ్‌బాస్కర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. చాలామంది విద్యార్థులు మత్తు పదార్థలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అమ్మిన, తీసుకున్న చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, పలువురు కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

తిమ్మాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేదునూర్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ యం.కృష్ణమూర్తి ఆద్వర్యంలో మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్దాల వినియోగం వలన ఆరోగ్యం ఏవిధంగా దెబ్బతింటుంది.సమాజానికి ఎలా హానిజరుగుతుందో మొదలగు దుష్పలితాల గురించి వివరించారు.మత్తు పదార్దాల నివారణకు పాఠశాలలో కాన్షియస్‌నెస్ క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,విద్యార్దులు నివారణ చర్యలు ఎలా తీసుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్లు చీటీ లక్ష్మన్ రావు,అరి శ్రీనివాస్,యాంటీ డ్రగ్స్ పాఠశాల ఇన్‌చార్టీ సయ్యద్ ఘునీ, జాకీర్,హుస్సే నన,కానిస్టేబుల్ పర్శారాములు, శంకర్, మంజూశ్రీ, శ్రీనివాస్,విజయలక్ష్మి,శ్వేత ,సంగీత విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలి

- ఎస్సై గొల్లపల్లి అనూష



**చొప్పదండి ప్రభాతవార్త:** అపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలని చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఈ మేరకు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా పోలీస్‌స్టేషన్‌లో సేవ్ ది లైఫ్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంలో రక్తదానం చేసి మాట్లాడారు. నేటి యువత రక్తదానం చేయడాన్ని సమాజిక బాద్యతగా గుర్తించాలని సూచించారు. కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు అపరేషన్లు జరిగినప్పుడు రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారిని ప్రాణాపాయ స్థితి నుండి రక్తదానం చేసి కాపాడాలని సూచించారు. ఈ సందర్బంగా సేవ్ ది లైఫ్ ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఉషారాణి ఇతర సిబ్బంది పాల్గొని 34 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు హెడ్‌కానిస్టేబుల్ వేణు, మరికొందరు కానిస్టేబుళ్ల ఇతరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ ది లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ ముప్పిడి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో సాకేత విద్యార్థికి బంగారు పతకం



**కమలాపూర్, ప్రభాత వార్త:** హైదరాబాద్ లోని జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియం లో అక్టోబర్ 20. 2024 న జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలో సాకేత హైస్కూల్ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాకేత హైస్కూల్ కు చెందిన ఎండి. అనాస్ అనే విద్యార్థి 92 కేజీల విభాగంలో బంగారు పతాకాన్ని సాధించి పాఠశాలకు ప్రశంసలు తెచ్చిపెట్టాడు. అనాస్ సాధించిన విజయానికి స్కూల్ డైరెక్టర్ మంజుల, ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. స్కూల్ ఫౌండర్, డాక్టర్ డి. వేణుగోపాల్, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రాణిం చడం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఆడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ సిహెచ్ నాగిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు వీరూ, మనోజ్, సిబ్బంది అనాస్ ను అభినందించారు.

# రైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - మార్కెట్ యార్డ్‌ల కోసం స్థల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త.



రైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అను గుణంగా ఉండేందుకు ప్రస్తుతం వేములవాడలో కొనసాగుతున్న మార్కెట్ యార్డును మర్రిపల్లి ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న విశాలమైన స్థలంలోకి మార్చేందుకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. రైతులతోపాటు సామాన్య ప్రజలు, క్రీడాకారుల అవసరాల కోసం వ్యవసాయ మార్కెట్‌కు అనుసంధానంగా వేములవాడలో ఉన్న మిని స్టేడియం వలే ఇక్కడ విశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ప్రజా అవసరాలు తీర్చేలా భూములు అభివృద్ధి చేసేందుకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నామని, భూమిని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై అధికారులతో చర్చించి, పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కాంగ్రెస్సే

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సంకల్పమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వేములవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హజరై ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతును రాజును చేయాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి సంకల్పమని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు క్వింటాళ్ కు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి జూనియర్ కళాశాలను ఒకప్పుడు గ్రామ కమిటీ అభివృద్ధితో కళాశాలను నడిపించామని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చందుర్తి ఒకే మండలంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తాను ఈ కళాశాలను కమిటీకి జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించానని గుర్తు చేశారు. ఈ కళాశాలకు తనకు ఎనలేని అనుబంధం ఉందని అన్నారు. త్వరలోనే కళాశాలలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కళాశాల ప్రహారీ నిర్మాణంతోపాటు మొదటి అంతస్తులోని మరమ్మత్తులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని అన్నారు. బోరు బావికి రెండు రోజుల్లోగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డిసిసి కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, గుగ్గిళ్ల వెంకటేష్, గంధం మనోజ్, కొమిరె గంగాధర్, అరవింద్, సన్నీతోపాటు కళాశాల అధ్యాపకులు తదితరులున్నారు.

## పేద ప్రజలకు అండగా సిఎంఆర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేద ప్రజలకు అండగా సిఎంఆర్‌ఎఫ్ నిలుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన తైదాల మరియాకు 27,500 రూపాయలు, మంగలిపల్లి దేవయ్యకు 12వేల రూపాయలు, ప్రశాంత్‌కు 12వేల రూపాయలు, ఎన్.జ్యోతికి 25వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు కాగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉందని, ఆరు గ్యారెంటీ అమలుతో పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మందాల లింబయ్య, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, నాయకులు రాస రవీందర్ రెడ్డి, ముదాం సత్యం, ముదాం ప్రదీప్, దుర్ల నారాయణ, బోయిన లింగయ్య, గొట్టే శంకర్ కార్యకర్తలున్నారు.

## ధర్మపురి ఎఎంసి డైరెక్టర్‌గా నియమితులైన రామడుగు రవిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

సారంగాపూర్,ప్రభాతవార్త :



నూతనంగా ధర్మపురి ఎఎంసి డైరెక్టర్‌గా నియమితులైన సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రామడుగు రవిని 2001 బ్యాచ్ పదవ తరగతి తోటి పూర్వ విద్యార్థులు ఆయనను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, రంగపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వంలో మాజీ ఉపసర్పంచ్‌గా పదవి పొంది ఆ గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో రాజకీయంగా సేవలందించారని పూర్వ విద్యార్థులు అన్నారు. వెంకటేష్, రవి,శేఖర్,రాజు, కుమార్, సతీష్, తిరుపతి,సంపత్, ప్రభాకర్, మహేంధర్, పూర్ణచందర్, గంగమల్లయ్య, జగన్, శ్రీనివాస్, పద్మ, సంధ్య, సుజాత, అరుణ, శ్రీలత, శైలజ, తదితరులు బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసి పోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కొనసాగిన శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని దువ్వ శ్రీనివాస్, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో దువ్వ బాకెంట్ హాల్‌లో బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మచే నిర్వహిస్తున్న శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనాల కార్యక్రమం రెండవ రోజు సోమవారం కొనసాగింది. మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచాలు 7 రోజుల పాటు నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడానికి జీవితంలో మంచి మార్గంలో నడవటానికి ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు, నాయకులు, ప్టటణ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, పెద్ద ఎత్తున ప్రజలున్నారు.

## బలవంతపూర్‌లో లోవోల్టేజీ సమస్యను నివారించండి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలోని బలవంతపూర్ బర్లమంద సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని వినియోగదారులకు లో వోల్టేజీ సమస్య వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మాజీ ఎంపిటిసి సంఘని రవి తెలిపారు. ఇదే ట్రాన్స్‌ఫార్మర్ పై ఆధారపడి రైతుల వ్యవసాయ బావులతో పాటు గ్రామపంచాయతీకి చెందిన మంచినీటి బావి మోటారు కనెక్షన్ ఉండడం మూలంగా తరచు లో వోల్టేజీ వల్ల విద్యుత్ సమస్య నెలకొని రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసి లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఈ మేరకు సోమవారం రామన్నపేటలో జరిగిన విద్యుత్ ప్రజా వేదికలో విద్యుత్ ఏఈ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

రామగిరి-ప్రభాతవార్త



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చిన్న పిల్లలకు కూడా అందే విధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రామగిరి మండలం పన్నూరు గ్రామం లోని ఒకటో వార్డులో మరియు కస్తూర్బాగాంధి పాఠశాలకు వెళ్ళే దారిలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు మరియు బ్రేకర్, స్టాటర్ లు ఉన్నాయని అధికారుల నిర్లక్ష్య ధోరణికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు వర్షాలు, ఈదురు గాలుల కారణంగా విద్యుత్ షాక్కు గురై ఎంతో మంది చనిపోతున్నప్పటికి విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రజలను అప్రమత్తం చేయలేక పోతున్నారు. ఉరుములు, పిడుగులు కారణంగా అప్పుడప్పుడు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి మెరుపులు వచ్చే ప్రమాదం ఉంది. దీంతో ప్రజలకు, పశువుల ప్రాణానికి ముప్పు పొంచి ఉంది. ప్రమాదాలు జరిగిన తర్వాత దిద్దుబాటు చర్యలు, ఎక్స్ గ్రేషియా ప్రకటించేకన్నా ప్రమాదం జరుగకముందే నివారణ చర్యలు చేపట్టడం మంచిదని ప్రజలు భావిస్తున్నారు. వర్షాకాలంలో నిత్యం ప్రజలు వెళ్ళే దారిలో, రోడ్డుకు ఆనుకొని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింది భాగంలో ఉండటంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి వాటి ఎత్తు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు బిల్లుల వసూళ్ళపై పెట్టే శ్రద్ధ సమస్యలు పరిష్కరిం చడంలో లేదని ప్రజలు మండి పడుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మార్కెట్ యార్డ్ కై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎమ్మెల్యే శ్రీనివాస్‌లు స్థల పరిశీలన

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సోమవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... రైతు ఆమోదయోగ్యమైన అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, రైతులకు అనుగుణంగా ఉండేందుకు ప్రస్తుతం వేములవాడలో కొనసాగుతున్న మార్కెట్ యార్డ్ ను మర్రిపల్లిలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న విశాలమైన స్థలంలోకి మార్చేందుకు రెవెన్యూ, ఇంజనీరింగ్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులతో పాటు సామాన్య ప్రజలు, క్రీడాకారుల అవసరాల కోసం వ్యవసాయ మార్కెట్ కు అనుసంధానంగా వేములవాడలో ఉన్న మిని స్టేడియం వలె ఇక్కడ విశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేలా భూములు అభివృద్ధి చేసేందుకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతామని, భూమిని ఎలా అభివృద్ధి చేయాలనే దాని పై అధికారులతో చర్చించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**- సహాయం చేద్దాం.... నిండు ప్రాణాలను కాపాడుదాం....**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన తులసి రాజేందర్ దుర్గ దంపతుల చిన్న కుమారుడు తులసి రఘురామ్ శర్మ మాచ నపల్లి గ్రామ పరిధిలోని ఎద్దులపల్లి శ్రీ అభయాం జనేయస్వామి దేవాల యంలో ధూప, దీప, నైవేద్య అర్చకులుగా పనిచేస్తున్నారు. గత 10 రోజుల క్రితం అతడు తీవ్ర అనారోగ్యానికి గురి కాగా హాస్పటల్ కు తరలించగా జిబిఎస్ గులియన్ బేరో సిండ్రోమ్ వ్యాధిగా యశోధా హాస్పటల్ వైద్యులు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతని చికిత్స కై రూ. 20 లక్షల వరకు అవుతుందని, అంత ఖర్చు పెట్టుకునే స్తోమత లేకపోవడం వలన దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. తల్లిదండ్రుల ఫోన్ పే నెం: 9573444432 (తులసి రఘురామ్ శర్మ) కు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగంపేట, మల్లుపల్లి, రాజేశ్వర్‌రావునగర్ గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ సోమవారం ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం విధించిన మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని వివరించారు. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మద్దుల రమణ, మల్లారెడ్డి, రాగుల అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు పిట్ల వెంకటి, జంగపల్లి శేఖర్‌గౌడ్, ఎర్ర కిషన్‌గౌడ్, మరాఠి భూదయ్య, గొల్లెని నర్సింలు, బాదావత్ రాజునాయక్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కాంగ్రెస్సే

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సంకల్పమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బోయినిపల్లి మండల కేంద్రంలో తడగొండ, అనంతపల్లి, బోయినిపల్లి, కొదురుపాక, జగ్గారావుపల్లి, మానువాడ, మల్లాపూర్, నర్సింగాపూర్, విలాసాగర్, మర్లపేట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి బోయినిపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి హజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వడ్లకు మద్దతు ధర రూ. 2320, సన్న రకం వడ్లకు క్వింటాళ్ కు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల కమిటీ ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షునిగా బండారి సుధాకర్‌ను, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఇందారపు లక్ష్మిలు ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోగుల రాజిరెడ్డి ఎన్నికైన మండల అధ్యక్షుడు బండారి సుధాకర్‌కు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. అనంతరం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బండారి సుధాకర్, అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మి అన్నారు. కార్యవర్గ సభ్యులు తీర్థాల లక్ష్మయ్య, తన్నీరు రాజేశం, పెట్టెం వీరయ్య, కన్నం సత్యనారాయణ, పెట్టెం రవి, అల్లం తిరుపతితోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**- ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపిడిఓ ఎం.సురేష్ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో శానిటేషన్ పనులను దగ్గరుండి మరి చేయించారు. పాఠశాలలో పరిస రాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచనలు చేశారు. అదేవిధంగా వంట గదిని తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారు చేసి వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం ఎలాంటి నాణ్యత లోపించవద్దని, మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, బంగారు భవిష్యత్తుకు ఇప్పటి నుంచే బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది, అధికారులున్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపిడీఓ

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని నాగేపల్లి గ్రామ పంచాయతీని సోమవారం ఎంపి డీఓ శైలజా రాణి సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, అవెన్యూ ప్లాంటే షన్, శానిటేషన్ పనులను పరిశీలిం చారు. పంచాయతీ సిబ్బంది పనులు ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శి పాదం స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ ఉన్నారు.

## పెండింగ్ సమస్యలపై ఐఎన్‌టియుసి నిర్విరామమైన పోరాటం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పెండింగ్ సమస్యలపై యూనియన్ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్‌టియుసి నిర్విరామమైన పోరాటం చేస్తుందని యూనియన్ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీ అక్రమ్ అఆన్నరు. ఐఎన్‌టియుసి ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఓసిపి 3 ఎస్అండ్‌డి సెక్షన్‌లో సోమవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు పరిమితి పెంపు, గతం కంటే లాభాల్లో వాటా 20వేలు అదనంగా ప్రతి కార్మికునికి ఇప్పించడం జరిగిందని, మెడికల్ బోర్డులో అవకతవకలు లేకుండా నిర్వహించేలా కృషి చేస్తున్నారని అన్నారు. 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా ప్రమోషన్స్ ఇప్పించడంలో యాజమాన్యం మాట్లాడి ఇప్పించడం జరిగిందని, మొత్తం సింగరేణి వ్యాప్తంగా 2349 మంది జనరల్ మజ్దూర్స్‌కు ప్రమోషన్ లెటర్స్ ఇవ్వడం జరిగిందని, అలాగే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ఒప్పించి కాంట్రాక్టు కార్మికులకు 5వేల బోనస్ కూడా ఇప్పించడం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మిక వర్గం సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ రెడ్డి, మార్కండేయ, దశరథం, కొంగ రవీందర్, బీమన సత్యనారాయణ, అనంత రాములు, సురేష్, నవీన్ కుమార్, ప్రణయ్, భాస్కర్, అవినాష్, ప్రసాద్, శంకర్ నాయక్, లింగయ్య, జాన్, బర్ల రవీందర్, చంద్రమౌళి, తిరుపతి, వెంకట రాజం, మధునయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాడుతా....!

**- నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తా**

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యలపై పోరాడుతూ,ప్రభుత్వ పాఠశాలలు గ్రంథాయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో డిగ్రీ కళాశాలల ఇంటర్ కళాశాలల కరస్పాం డెంట్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి సహాయ సహకారాలు కావాలని పేర్కొన్నారు.విద్య రంగంలో అనేక సమస్యలతో ప్రతి ఒక్కరు సతమతమవుతున్నారని అనేకమంది ఉన్నత విద్య అని అభ్యసించి నిరుద్యోగులుగా కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశా లలో మౌలిక వసతులు ఏర్పాటుకు లైబ్రరీ ఇలా ఏర్పడుతో పాటు డిజిటల్ లైబ్రరీలో ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.కళాశాలల పాఠశాల సిబ్బందికి రెండు లక్షల ఇన్సూరెన్స్ తనవంతుగా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ



ఆత్మీయ సమ్మేళనంలో రామకృష్ణ కరస్పాండెంట్ రామకృష్ణ విద్యా సంస్థలు,నరేష్,నలంద విద్యా సంస్థలు,వి.రవీంధర్‌రెడ్డి,వేణు,వి.సతీష్‌కుమార్, టిపిడిఎంఎ ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్-2024

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతదేశంలోని పాఠశాల విద్య,అక్షరాస్యత విభాగం (డివోఎస్ఇఎల్) భారత ప్రభుత్వం, పాఠశాలల్లో ఆవిష్కరణ,సృజనాత్మకత, వ్యవస్థాపకత యొక్క సంస్కృతిని సృష్టించడానికి అనేక ప్రయత్నాలను చేపట్టింది.నెప్ 2020 యొక్క నాల్గవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా డోస్ అండ్ ఎల్ విద్యా మంత్రిత్వ శాఖ నిటీ ఆయోగ్ యొక్క అటల్ ఇన్నోవేషన్ మిషన్ విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఎఐసిటిఇ సంయుక్తంగా స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సిమ్ 2024ని ప్రారంభించయాని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.ఇందులో భాగంగా మన జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులను స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొనేలా చూడాలని అన్ని యాజమాన్య ప్రధానోపాధ్యాయులకు,ముఖ్యంగా ఆటల్ టింకరింగ్ ల్యాబ్ కలిగి ఉన్న పాఠశాలలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ప్రత్యేకంగా 6-12వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు.అన్ని పాఠశాలలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. జిల్లాకు కనీసం 100 పాఠశాలలు,పాఠశాలకు 30 మంది విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉంది.ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడు వారి పాఠశాల నుండి పాల్గొనే అన్నిజట్లకు ఫోకల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు.పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ 9440212333, ఎఎంవో రాజేష్ 984874 7580లను సంప్రదించాలని తెలిపారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర రైతు విభాగం సభ్యులుగా మల్లారెడ్డి



సారంగాపూర్,ప్రభాతవార్త :

మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన గురునాథం మల్లారెడ్డిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర రైతు విభాగం సభ్యులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ రోజా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

బిసి ముఖ్య నాయకుల సమావేశం హైదరాబాద్‌లో ఆర్.కృష్ణయ్య ఆధ్వ ర్యంలో ఆదివారం నిర్వహిం చారు.ఈ సమావేశంలో కోరుట్ల పట్టణానికి చెందిన నాయిబ్రాహ్మణ కులస్తురాలైన రాచకొండ రోజాను బిసి మహిళా సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ నాయకులు ముసిపట్ల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



హైదరాబాద్ ఎల్బి నగర్‌లో జరిగిన పద్మ శాలి ఆత్మీయ సమ్మే ళనం దసరా మేలు కార్యక్రమంలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన జి.లక్ష్మణును పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియా మకం చేసినట్లు తెలం గాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్థం మురళి, ప్రధాన కార్యదర్శి రామ చంద్రరావులు నియా మక పత్రాన్ని అంద జేశారు. నా నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా హుడా కమిటీ చైర్మన్ వల్స నీలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పద్మశాలి పెద్దలకు అందరికీ అందుబాటులో ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేసి రాజ్యాధికారం సాధించడం కోసం పద్మశాలి కులస్థుల్లో చైతన్యం తీసుకువస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్‌లు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి సోమవారం రోజున ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చూడాలని,ఎటువంటి ఇబ్బందీ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, మార్కెటింగ్ అధికారులు,నూతనంగా నియమకైన మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలనీ,రుణమాఫీ వర్తించని రైతులకు రుణమాఫీ జరిగేలా చూసే బాధ్యత తనే స్వయంగా తీసుకుంటానని,దీని గురించి ఇప్పటికే వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని,ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నోముల వెంకట్‌రెడ్డి,వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,దండే వెంకటేశం,కొమ్మ రాజేశం,ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్‌ను సన్మానించిన సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని కునారం గ్రామానికి చెందిన దండ రాజిరెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వనశాఖ వైస్ ఛాన్సలర్‌గా ప్రభుత్వం నియమించింది. సోమవారం మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ ఉద్యానవనశాఖ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డిని హైదరాబాద్‌లోని ఉద్యానవనశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ మండంలోని జాఫర్ఖాన్‌పేట శివారులో కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటు అయింది అన్నారు. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే దివంగత గీట్ల ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 2007 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పరిశోధన ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి వ్యవసాయశాఖ మంత్రి రఘువీరారెడ్డి,గీట్ల ముకుందరెడ్డిలు 2007 అక్టోబర్‌లో కుమార వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రారంభించడం జరిగింది అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వరిపై పరిశోధన జరిపిన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్నో వరి వంగడాలను తయారుచేసి కునారం పరిశోధన స్థానం నుంచి విడుదల చేసిన వరి విత్తనాలు సన్న వరి విత్తనాలు,దొడ్డు వరి విత్తనాలు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర,కర్ణాటక పలు రాష్ట్రాలలో కూనారం వరి వంగడాలు రైతులకు అధిక మొత్తంలో దిగుబడి వస్తుంది అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఏర్పాటుకు గిట్ల ముకుందరెడ్డి ఎంతో కృషి చేశారు అన్నారు.ఈ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వైస్ ఛాన్సర్ దండ రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార కిషోర్,ముత్యం శంకర్‌గౌడ్,దండ కొండల్‌రెడ్డి,రమణారెడ్డి,ఎడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం పశువులు గేదెలకు గాలి కుంటు వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలను అంద జేస్తుందని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఎలిగేడు పశువైద్యాధికారి ఝూన్సీ అన్నారు. సోమ వారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో 143 గేదెలను టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్,గోపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### - సన్మాన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సరోజన

__పెద్దపల్లి బ్యూరో, అక్టోబర్ 21, ప్రభాతవార్త:__

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా శాఖ 5వజిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షులు లింగన్న అధ్యక్షతన నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శ వర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గం ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య ఈహెచ్ఎస్ అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర సంఘం రికగ్నైజేషన్ కొరకు, ప్రభుత్వంచే రావాలసినటువంటి ఐదు డిఆర్‌లు, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్స్, ఈ కుబేర్ విధానాన్ని రద్దు చేయుట తదితర అంశాలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కోశాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన సరోజనను సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అదే విధంగా సీనియర్ సిటిజన్స్‌కు సూపర్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్లు మీ అందరి ఆశీర్వాదాలు మాకు ఉండాలని మీ యొక్క ఏ సమస్య ఉన్నాగాని ఎలాంటి జాతీయం లేకుండా మీ సమస్యలను పరిష్కరించుటకు మీకు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చందులాల్ శ్రీ వాత్సవ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.హనుమంత్‌రెడ్డి, నిర్మల్ ముదోల్, ఖానాపూర్, భైంసా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, నిర్మల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ మధ్య కాలంలోనే జిల్లా కోశాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన సరోజన, డిటివో, ఏటివో రమణారెడ్డి, ఎస్‌టిఓ రమేష్‌లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే రైతులకు 70శాతం రుణ మాఫీ

### - బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలి
### - బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ
### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

__పెద్దపల్లి, ప్రభాతవార్త.__

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే రైతులకు 70శాతం రుణ మాఫీ చేసిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లోసోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ చేయలేదని బిఆర్ఎస్ నాయకుడు తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు. రైతు రుణ మాఫీ జరగలేదని, రైతు బంధు ఇవ్వలేదని కెటిఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు రైతు మాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని, 7విడతల వారిగా చేయడంతో, చేసిన రుణ మాఫీ వడ్డికి కూడా సరిపోలేదని అన్నారు. 2018 ఎన్నికల సమయంలో, 2019లో రుణ మాఫీ చేస్తామని, అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణ మాఫీ ఊసే ఎత్తలేదని అన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణ మాఫీ 50శాతానికి మించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70శాతం పైగా రైతులకు రుణ మాఫీ చేశామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో వారి ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాల్‌కు 10 నుంచి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్‌పార్టీ మాట ఇచ్చి మసం చేసి పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్నవడ్లకు ఈ సీజన్ నుంచే 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడంలో ఆ పార్టీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వవచ్చని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, గుండు సంజీవ్, మున్సిపల్ కౌన్సెర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు వృథా కావు

### - అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం
### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

__చందుర్తి, ప్రభాతవార్త.__

పోలీసు అమరవీరుల త్యాగాలు ఏనాటికి వృథా కావని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద సోమవారం జిల్లా యంత్రాంగం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ వ్యవస్థ పోలీసు వ్యవస్థని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు, పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అభినందనీయమని అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959 సంవత్సరంలో సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ కరమ్‌సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, చైనా ఆర్మీ మన వారిపై దాడి చేసి 10 మందిని హతమార్చిందని అన్నారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా ప్రభుత్వం పాటిస్తుందని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పోలీస్ ఫ్లాగ్ డేగా జరుపుకుంటున్నామని, పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుందని అన్నారు. ఈ సమాజంలో కోరుకునేది శాంతి, స్థిరతవ ం, అభివృద్ధి, పోలీసు శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుంచి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవా తాత్పరతతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని అన్నారు. వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని అన్నారు. పోలీసుల త్యాగనీరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 31వ తేదీ వరకు జిల్లాలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, సైకిల్ ర్యాలీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అమరులైన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళి అర్పించారు. కలెక్టర్, ఎస్పీలు త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ మురళీకృష్ణ, సిఐ వెంకటేశ్వర్లు, జిల్లాలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుటుంబ పోషకులుగా మహిళలు ఎదగాలి

### - మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

__పెద్దపల్లి, ప్రభాతవార్త.__

ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి ద్వారా కుటుంబ పోషకులుగా మహిళలు ఎదగాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మెప్మా పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి ద్వారా 3లక్షల రూపాయలతో ఫుడ్ ట్రాలీ టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా, సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను గౌరవిస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా బ్యాంక్ రుణాలను అందజేయడం ద్వారా మహిళలు ప్రతి వ్యాపారాల్లో రాణించడం జరుగుతుందని, అందులో భాగంగా టిఫిన్ సెంటర్ నిర్వహకులు కొలిపాక సరితకు అభినందనలు తెలిపారు. ఎహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్, కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెప్మా డిఎంసి సతీష్, ఎడిఎంసి మౌనిక, మెప్మా ఆర్‌పిలు, ఓబిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

